మీ గళం..మా కళం...

# నమస్తే హైదరాబాద్

NAMASTHE HYDERABAD | తెలుగు దిన పత్రిక | RNI No: APTEL/2012/45237

| రంగారెడ్డి | శనివారం | 25-10-2025 | సంపుటి : 14 | సంచిక :138 | పేజీలు :8 | వెల : 3 రూ |
|---|---|---|---|---|---|---|
| RangaReddy | Saturday | 25-10-2025 | Volume :14 | Issue:138 | Pages:8 | Cost : 3 |



విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాధరణ పొందుతున్న నమస్తే హైదరాబాద్ తెలుగు దిన పత్రికకు తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో విలేకరులు కావలెను.

సీనియర్‌లకు ప్రాధాన్యం కొత్తవారికి అవకాశం


Ph: 9912580066


## కర్నూలు బస్సు ప్రమాదం..

### కేసులు నమోదు చేసిన పోలీసులు



**కర్నూలు, అక్టోబర్ 24 (నమస్తే హైదరాబాద్)** కర్నూలు జిల్లా లోని కల్లూరు మండలం చిన్నటేకూరు వద్ద ఇవాళ(శుక్రవారం) బస్సు ప్రమాదం జరిగిన విషయం తెలిసిందే. ఈ ఘటనకి కారణమైన కావేరీ ట్రావెల్స్ బస్సు యాజమాన్యం, డ్రైవర్ ముత్యాల లక్ష్మయ్యలపై కర్నూలు జిల్లా పోలీసులు కేసులు నమోదు చేశారు. ఆ బస్సులో ప్రయాణించిన ప్రయాణికుడు రమేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసులు పెట్టారు. ఇప్పటికే ఆ బస్సుకి చెందిన ఒక డ్రైవర్ శివ నారాయణ పోలీసుల అదుపులో ఉన్నారు. అయితే, పరారీలో మరో డ్రైవర్ ముత్యాల లక్ష్మయ్య ఉన్నారు. ముత్యాల లక్ష్మయ్యపై 125/%ూ%తో పాటు మరికొన్ని సెక్షన్ల కింద పోలీసులు కేసులు నమోదు చేశారు. బస్సు ప్రమాదంలో 19 మంది ప్రయాణికుల మృతికి కారణమయ్యారని కావేరి బస్సు యాజమాన్యం, డ్రైవర్ ముత్యాల లక్ష్మయ్యలపై పోలీసులు కేసులు పెట్టారు. కేసు దర్యాప్తులో భాగంగా డీఐజీ కోయ ప్రవీణ్ సీన్ రీ కన్‌స్ట్రక్షన్ చేసి మరిన్ని వివరాలు తెలుసుకున్నారు.కాగా, కర్నూలు జిల్లాలో ఇవాళ(శుక్రవారం) ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. బస్సు ప్రమాద ఘటన రెండు తెలుగు రాష్ట్రాల్లో ఘోర విషాదాన్ని నింపింది. హైదరాబాద్ నుంచి బెంగళూరు వెళ్తున్న బస్సు చిన్నటేకూరు వద్ద మంటల్లో కాలిపోయింది. బైక్ ఢీకొనడంతో మంటలు వ్యాపించి బస్సు పూర్తిగా దగ్ధమైంది. ఈ ఘటనలో 19 మంది ప్రయాణికులు, ఒక బైకర్ మృతిచెందారు. ఈ ప్రమాదంలో మొత్తం 11 మందికి గాయాలయ్యాయి. క్షతగ్రాతులకి కర్నూలు ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స అందిస్తున్నారు.




# ప్రధాన మంత్రి

# వికసిత భారత్-2047

## స్వప్నాన్ని సాకారం చేసేందుకు యువత శక్తి కీలకం- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

### హైదరాబాద్‌లో 17వ రోజ్ గార్ మేళా సందర్భంగా నియామక పత్రాలు అందచేసిన కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి

**హైదరాబాద్, అక్టోబర్24 (నమస్తే హైదరాబాద్):** హైదరాబాద్‌లోని బషీర్ బాగ్‌లో ఉన్న భారతీయ విద్యా భవన్ ఆడిటోరియంలో ఈ రోజు జరిగిన 17వ రోజ్ గార్ మేళా సందర్భంగా కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి శ్రీ జి. కిషన్ రెడ్డి, కొత్తగా ఎంపికైన కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు నియామక పత్రాలు అందజేశారు.

కొత్తగా నియమితులైన ఉద్యోగులను ఉద్దేశించి మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ గత రెండు సంవత్సరాల్లో 11 లక్షల కుపైగా యువతకు ప్రధాన మంత్రి మోదీ చేతుల మీదుగా నియామక పత్రా లు ఇచ్చినట్లు తెలిపారు. ఈ ఉద్యోగాలు వికసిత భారత్ నిర్మాణంలో కీలక పాత్ర పోషించనున్నాయని ఆయన పేర్కొన్నారు. “ఇది కేవలం ఉద్యోగం మాత్రమే కాదు, దేశ అభివృద్ధిలో అర్థవంతమైన పాత్ర పోషించే అవకాశం” అని ఆయన అన్నారు. యువతను ఉద్యోగదారులుగా తీర్చిదిద్దేందుకు ప్రధాని మోదీ తీసుకున్న చర్యలను గుర్తు చేస్తూ, స్టార్టప్‌లకు అందుతున్న బలాన్ని వివరించారు. “గత 11 ఏళ్లలో ప్రధాని మోదీ నాయకత్వంలో వ్యవసాయం నుండి సాంకేతిక రంగం వరకు అనేక ఆవిష్కరణలు చోటు చేసుకున్నాయి” అని అన్నారు.

ఈ కార్యక్రమంలో తెలంగాణ సర్కిల్ చీఫ్ పోస్ట్‌మాస్టర్ జనరల్ డా. వీనా కుమారి డెర్మల్, జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా సౌతర్న్ రీజియన్ అదనపు డైరెక్టర్ జనరల్ , హెడ్ ఆఫ్ డిపార్ట్‌మెంట్ బసబ్ ముఖోపాధ్యాయ, సెక్యూరిటీ ప్రింటింగ్ ప్రెస్ హైదరాబాద్ జనరల్ మేనేజర్, హెడ్ ఆఫ్ డిపార్ట్‌మెంట్ ఎస్. ఆర్. వాజ్పే, డివిజన్ కార్పొరేటర్ డా. సురేఖ బీశ్వా మరియు తెలంగాణ సర్కిల్ పోస్ట్ కౌన్సిల్ డైరెక్టర్ సి. ఎం. సంపూర్ పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో పోస్టల్ విభాగం, జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా, సెంట్రల్ జీఎస్టీ, కస్టమ్స్, సెక్యూరిటీ ప్రింటింగ్ ప్రెస్ హైదరాబాద్, మౌలానా ఆజాద్ ఉర్దూ యూనివర్సిటీ, ఐఐటీ హైదరాబాద్, హైదరాబాద్ విశ్వవిద్యాలయం, సిఎస్ఐఆర్-ఐఐసీటి హైదరాబాద్, ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల ఆదాయపు పన్నుశాఖ, రైల్వే మంత్రిత్వ శాఖ, విమానాశ్రయ ప్రాధికార సంస్థ, సీఐఎస్ఎఫ్, ఎస్ఎస్‌బీ వంటి వివిధ శాఖల కు చెందిన సుమారు 80 మంది అభ్యర్థులు నియామక పత్రాలు స్వీకరిం చారు. దేశవ్యాప్తంగా 40 ప్రాంతాల్లో 17వ రోజ్ గార్ మేళా నిర్వహించబడింది. జాతీయ స్థాయిలో, వివిధ ప్రభుత్వ శాఖలు, సంస్థల్లో కొత్తగా నియమితులైన యువ తను ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ వీడి యో కాన్ఫరెన్స్ ద్వారా ఉద్దేశించి ప్రసంగించారు.




## జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ప్రచారం..

# స్పీడ్ పెంచిన పార్టీలు




**హైదరాబాద్, అక్టోబర్ 24 (నమస్తే హైదరాబాద్)** : జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ప్రచారం రేపటి(శనివారం) నుంచి హోరెత్తనుంది. నామినేషన్ల ఉపసంహరణ పూర్తి కావడంతో ప్రచారంలో స్పీడ్ పెంచాలని అన్ని రాజకీయ పార్టీలు నిర్ణయం తీసుకున్నాయి. ఈ క్రమంలో జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారానికి సీఎం రేవంత్‌రెడ్డి సిద్ధమవుతున్నారు. ఏడు డివిజన్లలో ఒక్కో డివిజన్‌కు మంత్రులు, ఎమ్మెల్యేలు, పార్టీ నేతలు ప్రచారం చేయాలని కాంగ్రెస్ హైకమాండ్ ఆదేశించింది. ఎన్నికల ప్రచారాన్ని సీరియస్‌గా తీసుకోవాలని మంత్రులు, ఎమ్మెల్యేలు, కాంగ్రెస్ నేతలకి రేవంత్‌రెడ్డి దిశానిర్దేశం చేశారు. ఈ నేపథ్యంలోనే సిట్టింగ్ స్థానాన్ని కాపాడుకోవాలని బీఆర్ఎస్ విశ్వప్రయత్నాలు చేస్తోంది. జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ప్రచార బాధ్యతలని మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు, పలువురు కీలక నేతలకు అప్పగించారు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్. జూబ్లీహిల్స్ ఉపఎన్నికపై నిన్న (గురువారం) ఎర్రవెల్లి ఫామ్ హౌస్‌లో ఆ పార్టీ నేతలకు కేసీఆర్ దిశా నిర్దేశం చేసిన విషయం తెలిసిందే.ఈ క్రమంలో రేపటి(శనివారం) నుంచి నందినగర్‌లోనే కేసీఆర్ ఉండి ఎన్నికల ప్రచార సరళిని సమీక్షించనున్నట్లు సమాచారం. ఎన్నికలు అయ్యే వరకు నందినగర్‌లోనే ఉండాలని కేసీఆర్ నిర్ణయం తీసుకున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఇక్కడే ఉండి

2లో

## కర్నూలు మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా...





**హైదరాబాద్, అక్టోబర్ 24 (నమస్తే హైదరాబాద్)** : కర్నూలు బస్సు ప్రమాదంలో మృతుల కుటుంబాలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎక్స్‌గ్రేషియా ప్రకటించింది. ఈ విషయాన్ని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఈ ప్రమాదంలో మృతి చెందిన కుటుంబాలకు రూ.5

2లో

# ఇదొక అవకాశం:



**ఇంటర్నెట్ డెస్క్, అక్టోబర్ 24 (నమస్తే హైదరాబాద్)** : రేవంత్ రెడ్డి కళ్లు తెరిపించడానికి జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నిక ప్రజలకు ఒక అవకాశమని బీఆర్ఎస్ మాజీ మంత్రి హరీశ్ రావు అన్నారు. ఇవాళ (శుక్రవారం) కాంగ్రెస్ నిరుద్యోగ బాకీ కార్డు ఆవిష్కరించి మాట్లాడారు. ఆ నాడు కాంగ్రెస్ పార్టీని గెలిపించడానికి బస్సు యాత్ర చేశారని.. కాంగ్రెస్ కళ్లు తెరిపించాలంటే నిరుద్యోగులందరూ దండు కట్టి బయలుదేరి వాళ్లను ఓడించాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి ఆగిపోయిందన్నారు. నిరుద్యోగులను రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ మోసం చేశారు కాబట్టే జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో బీఆర్ఎస్ గెలుపుతో ఓడిపోయామని వాళ్లకు అర్థం కావాలని పిలుపునిచ్చారు. ఎన్నికల ముందు నిరుద్యోగులను రేవంత్ రెడ్డి వేడుకున్నాడని, వాడుకున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల్లో గెలిచి అధికారంలోకి వచ్చిన తర్వాత మొండి చెయ్యి చూపించి నిరంకుశంగా అణచివేస్తున్నాడని మండిపడ్డారు. బీఆర్ఎస్ ప్రభుత్వం నోటిఫికేషన్లు ఇచ్చిన ఉద్యోగాలకు కాగితాలు పంచి, తానే ఇచ్చినట్లు రేవంత్ చెప్పుకుంటున్నాడని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం కొత్తగా ఇచ్చిన ఉద్యోగాలు కేవలం 5 వేలు మాత్రమేనని అన్నారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో కాంగ్రెస్ గెలిస్తే.. గూండాలు, రౌడీలు అసెంబ్లీలో ప్రవేశించే ప్రమాదం ఉందని బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఏమీ అధికారం లేని టైంలోనే దందాలు, చిరు వ్యాపారుల నుంచి మామూళ్ల వసూళ్లు వంటివి చేశారని మండిపడ్డారు. వ్యభిచార గృహాలు నడిపిన దొంగలు కూడా.. కాంగ్రెస్ నామినేషన్ల ప్రచార కార్యక్రమం లో పాల్గొన్నారని సంచలన ఆరోపణలు చేశారు. నామినేషన్ల ర్యాలీలోనే ఇంతలా రెచ్చిపోయారంటే.. రేపు వారిని గెలిపిస్తే దారుణాలు జరిగిపోతాయన్నారు. ప్రజలు గమనించి, నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసే బీఆర్ఎస్ పార్టీకే ఓటు

2లో

## బస్సు దగ్ధం.. వి కావేరి ట్రావెల్స్ సంచలన నిర్ణయం

**హైదరాబాద్, అక్టోబర్ 24 (నమస్తే హైదరాబాద్)** : కర్నూలు జిల్లా కల్లూరు మండలం చిన్నటేకూరు వద్ద వి కావేరీ ట్రావెల్స్ బస్సు దగ్ధం కావడంతో.. 20 మందికిపైగా ప్రయాణికులు సజీవ దహనమయ్యారు. పలువురు తీవ్రంగా గాయపడ్డారు. ఈ నేపథ్యంలో హైదరాబాద్ నగరంలో వి కావేరి ట్రావెల్స్ యాజమాన్యం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ ట్రావెల్స్‌కు సంబంధించి కార్యాలయాలు అన్నింటిని మూసివేసింది. ఈ ఘోర ఘటన జరిగినప్పటికీ వి కావేరి ట్రావెల్ యాజమాన్యం అందుబాటులోకి రాలేదు. అయితే ఈ ప్రమాదానికి గురైన బస్సుపై తెలంగాణలో రెండు రాష్ డ్రైవింగ్ చలానాలు విధించినట్లు సమాచారం.ఇక ఈ ప్రమాదం జరిగిన బస్సులో కూకట్‌పల్లి నుంచి ఏడుగురు ప్రయాణికులు ఎక్కినట్లు సమాచారం. ఈ ప్రయాణికుల్లో హర్ష, రామిరెడ్డి, సూర్య ప్రాణాలతో బయటపడ్డారు. అలాగే ధాత్రి, చందన, మంగా, అమృత్ కుమార్‌ల ఫోన్లు స్విచ్ ఆఫ్ అయినట్లు గుర్తించారు. ఇక సూరారం నుంచి ఈ బస్సు ఎక్కిన గుణ సాయి సైతం క్షేమం ఉన్నారు.అలాగే బహదూర్‌పల్లిలో ఈ బస్ ఎక్కిన ప్రశాంత్ ఫోన్ సైతం రీచ్ కావడం లేదు. ఇదే ప్రాంతం నుంచి ఈ బస్సు ఎక్కిన సుబ్రహ్మణ్యం సురక్షితంగా ఉ

## కర్నూలు మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా...

లక్షల ఎక్స్ గ్రేషియాతో పాటు క్షతగాత్రులకు రూ.2 లక్షల ఆర్థిక సాయం అందించనున్నట్లు చెప్పారు. సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రమాదంలో మృతిచెందిన తెలంగాణ పౌరులకు ఎక్స్‌గ్రేషియాను ఇవ్వనున్నట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు.కాగా, ప్రధాని మోదీ కూడా తన ప్రగాఢ సానుభూతి తెలుపుతూ.. ఎక్స్‌గ్రేషియా ప్రకటించిన విషయం తెలిసిందే. బస్సు ప్రమాదంపై ప్రధాని దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు రూ. 2 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా, క్షతగాత్రులకు రూ. 50వేల చొప్పున పరిహారం ప్రకటించారు. కర్నూలు జిల్లాలో జరిగిన బస్సు ప్రమాద ఘటన అనేక కుటుంబాల్లో తీరని విషాదాన్ని నింపింది. హైదరాబాద్ నుంచి బెంగళూరు వెళు _న్న వేమూరి కావేరి ట్రావెల్స్ బస్సు బైక్‌ను ఢీకొట్టడంతో ప్రమాదం జరిగింది.

## జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ప్రచారం.. స్పీడ్ పెంచిన పార్టీలు

ఎన్నికల ప్రచార వ్యూహాన్ని పర్యవేక్షించనున్నారు కేసీఆర్. అలాగే, ఎన్నికల ప్రచారాన్ని మరింత ఉధృతం చేయనుంది టీబీజేపీ. కేంద్రమం త్రులు కిషన్‌రెడ్డితో పాటు బండి సంజయ్ కుమార్, బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు ప్రచారం చేయనున్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక బీజేపీ ప్రచారానికి ఉత్తరప్రదేశ్ , గోవా రాష్ట్రాల సీఎంలు కూడా హాజర య్యే అవకాశాలు ఉన్నాయి.

## రేవంత్ రెడ్డి కళ్లు తెరిపించడానికి ఇదొక అవకాశం: హరీశ్ రావు

వేసి తమ అభ్యర్థి మాగంటి సునీతను ఆశీర్వదించాలని కోరారు.కాగా, జూబ్లీహిల్స్ నియోజకవర్గ నామినేషన్ ఉపసంహరణ గడువు నేటితో ముగియనుంది. ప్రధాన పార్టీలు సహా మొత్తం 81 మంది ఇప్పటివరకు నామినేషన్స్ దాఖలు చేశారు. ఇక ఎంతమంది నామినేషన్ ఉపసంహరించుకుంటారోనని ఆసక్తి నెలకొంది. ఎక్కువ మంది అభ్యర్థులుంటే ఎన్నికల నిర్వహణలో సమస్యలు తలెత్తే అవకాశం ఉంది. ఒక్కో ఈవీఎం యూనిట్‌లో.. కేవలం 16 మంది అభ్యర్థులకే అవకాశం ఇచ్చారు. ఒకవేళ 81 మంది పోటీలో ఉంటే 6 ఈవీఎం యూనిట్ల అవసరం ఉంటుంది. ఇలా ఎన్నికలు నిర్వహిస్తే పోలింగ్, కౌంటింగ్‌లలో తీవ్ర ఇబ్బందులు తలెత్తే ఛాన్స్ ఉంది.

## బస్సు దగ్ధం.. వి కావేరి ట్రావెల్స్ సంచలన నిర్ణయం

న్నారు. అదే విధంగా గండిమైసమ్మ చౌరస్తా వద్ద బస్సు ఎక్కిన సత్యనారాయణ ఫోన్ కూడా స్విచ్ ఆఫ్ అయినట్లు తెలుస్తుంది. చింతల్‌లో బస్సు ఎక్కిన వేణు గుండాల ఫోన్ స్విచ్ ఆఫ్ అయినట్లు సమాచారం. దీంతో ఆయా కుటుంబ సభ్యులు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు.

## నేడు విద్యుత్ సరఫరా అంతరాయం

**ఘట్కేసర్ అక్టోబర్ 24(నమస్తే హైదరాబాద్)** మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మండల్, పోచారం మున్సిపల్ పరిధిలో శనివారం(25.10.2025) ఘట్కేసర్ ఏఈ ప్రదీప్ తెలిపిన ప్రకారం మధ్యాహ్నం 14.00 నుంచి 15:00 వరకు విద్యుత్ అంతరాయ ప్రాంతాలు, డాక్టర్స్ కాలనీ, స్వర్ణగిరి కాలనీ, అరుంధతి కాలనీ, వెంకట సాయి నగర్, వైష్ణవి ఎంక్లేవ్, పీజెఎస్ కాలనీ, శేషాద్రి ఎన్క్లేవ్, చౌదరిగుడా విలేజ్, విద్యుత్ అంతరాయం కి చింతిస్తూ, ప్రజలు సహకరించగలరు.

## కావేరి ట్రావెల్స్ బస్సు ప్రమాదంలో సజీవదహనమైన అనూష రెడ్డి





**నమస్తే హైదరాబాద్:** కర్నూలు బస్సు ప్రమాదంలో యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలంలోని వస్తా కొండూరు గ్రామంలో విషాదం నింపింది ఆ ఊరికి చెందిన 22 సంవత్సరాల అనుష రెడ్డి ప్రాణాలు కోల్పోయారు. బెంగళూరులో సాఫ్ట్వేర్ ఇంజనీరింగ్ గా పనిచేస్తున్నారు. ఆమె దీపావళి పండుగకు సొంత ఊరికి వచ్చారు. సెలవులు ముగియడంతో గురువారం రాత్రి ఖైరతాబాద్ లో కావేరి ట్రావెల్స్ బస్సు ఎక్కారు తన చివరి ప్రయాణం అవుతుందని ఆ నిమిషం ఎవరు ఊహించలేదు ఆ బస్సుల్లో మంటల్లో స్పాట్ లోనే చనిపోయారు. అనూష తండ్రీ శ్రీనివాస్ రెడ్డి సామాన్య రైతు ఆయనకు ఇద్దరు కుమార్తెలు చిన్న కుమార్తె అకాల మరణ వార్త తెలియగానే కుటుంబ సభ్యులు కుప్పకూలిపోయారు. గ్రామస్తులు విషాదంలో మునిగిపోయారు. ఈ సందర్భంగా వస్తా కొండూరు గ్రామస్తులు మాట్లాడుతూ. అనుష రెడ్డి బస్సు ప్రమాదంలో చనిపోవడం చాలా బాధాకరం.

**నమస్తే హైదరాబాద్:** మిర్యాలగూడ పట్టణం 8వ వార్డు ప్రకాష్ నగర్ లో మహిళలు ఎంతో పవిత్రంగా భక్తిశ్రద్ధలతో పూజించే నాగుల చవితి పండుగ శనివారం నాడు లింగమంతుల గుడి చుట్టుపక్కల విపరీతంగా పెరిగిన చెట్లు చదారాన్ని ముందుగా గుర్తించి భక్తులకు ఇబ్బంది కలగకుండా మున్సిపల్ సిబ్బందితో కలిసి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆంగోత్ చక్రి నాయక్ క్లీన్ చేయడం జరిగింది. దీనిపై వార్డులోని మహిళలు , భక్తులు ఆంగోత్ చక్రి యువసేన బి ఎల్ అర్ బ్రదర్స్ పాల్గొన్నారు



## మకూన్స్ ప్రీ స్కూల్ ను ప్రారంభించిన కార్పొరేటర్ రజితాపరమేశ్వర్‌రెడ్డి





**ఉప్పల్, అక్టోబర్ 24 ( నమస్తే హైదరాబాద్):** ఉప్పల్‌లోని పద్మావతి కాలనీలో మకూన్స్ ప్రీస్కూల్ ని కార్పొరేటర్ మందుముల రజితాపరమేశ్వర్‌రెడ్డి ప్రారంభించారు. మకూన్స్ ప్రీ స్కూల్ ప్రారంభోత్సవానికి ఉప్పల్ కార్పొరేట్ మందుముల రజితాపరమేశ్వర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్స్ రవిశంకర్, భాగ్యలక్ష్మి దంపతులు , సల్ల ప్రభాకర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి,గూడూరి నరసింహ రెడ్డి, కృష్ణ, బుచ్చిరెడ్డి, విజయ్ రాములు, విక్రమ్, శుభ రెడ్డి, నరసింహా చారి, బజార్ నవీన్ గౌడ్, మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు.

## ప్రచార హెూరు జూబ్లీహిల్స్ లో కారు జోరు : ఎమ్మెల్యే సబిత ఇంద్రారెడ్డి





**జూబ్లీహిల్స్, అక్టోబర్ 24 ( నమస్తే హైదరాబాద్):** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో భాగంగా ఎల్లారెడ్డి గూడ, మరియు శ్రీనగర్ కాలనీలోనీ 294,295,296, పోలింగ్ బూత్ లలో మాజీ మంత్రి, శాసన సభ్యులు సబితా ఇంద్రా రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, సోమాజిగూడ మాజీ కార్పొరేటర్ మహేష్ యాదవ్, ఉప్పల్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు, ఎల్లారెడ్డి గూడ నాయకులతో కలిసి విస్తృతంగా ఎన్నికల ప్రచారం చేయడం జరుగుతుంది. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంటింటికి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాగంటి సునీత వాల్ స్టిక్కర్లను అంటిస్తు ఇంటింటికి వెళ్లి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాగంటి సునీత కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని విస్తృతంగా ప్రచారం చేయడం జరిగింది. కార్యక్రమంలో బూత్ ఇన్చార్జులు ఎద్దుల కొండల్ రెడ్డి ,మాస శేఖర్ ,కోకొండ జగన్ ,చీర్యాల శ్రీనివాస్, శ్యాం, బంటి మరియు ఎల్లారెడ్డి గూడ బిఆర్ఎస్ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్లను భారత రాజ్యాంగంలోని తొమ్మిదో షెడ్యూల్లో చేర్చాలి





- ఉప్పల్ నియోజకవర్గం బిసి జేఏసీ ప్రతినిధుల డిమాండ్
- బిసి మహాధర్నాకు తరలివెల్లిన ఉప్పల్ బీసీ జేఏసీ నేతలు

**ఉప్పల్, అక్టోబర్ 24( నమస్తే హైదరాబాద్):** 42 శాతం బీసీ రిజర్వేషన్ల సాధన సమితి కన్వీనర్ చిరంజీవి ఆధ్వర్యంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను భారత రాజ్యాంగంలోని తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చాలనే డిమాండ్ తో శు క్రవారం ఇందిరా పార్క్ వద్ద నిర్వహించిన మహా ధర్నాకు ఉప్పల్ బీసీ జేఏసీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున బీసీ మహా ధర్నా కు ఉప్పల్ రింగ్ రోడ్డు నుండి పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. ఈ సందర్భంగా ఉప్పల్ బీసీ జేఏసీ కమిటీ నాయకులు నేర్ధం భాస్కర్ గౌడ్ మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్ల విషయంలో అన్ని రాజకీయ పార్టీలు దోబూచులాడుతు న్నాయని ఆరోపించారు. బీసీ రిజర్వేషన్లను భారత రాజ్యాం గంలోని తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చితే తప్ప అవి అమలులోకి రావడం సాధ్యం కాదని స్పష్టం చేశారు.

42 శాతం బీసీలకు రిజర్వేషన్ అమలు జరిగే వరకు పోరాటాలు కొనసాగిస్తామని ఆయన పేర్కొన్నారు. రాజ్యాంగంలో ని తొమ్మిదో షెడ్యూల్లో షేర్ చేసే తప్ప బీసీల రిజర్వేషన్ అమలు అయ్యే ప్రసక్తే లేదని ఆయన వెల్లడించారు. బీసీ మహా ధర్నా విజయవంతమైందని అన్ని పార్టీలకు కనువిప్పు కలగాలని మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ నియోజకవర్గ బీసీ జేఏసీ ప్రతినిధులు నిర్ధం భాస్కర్ గౌడ్ దేవసాని బాలచందర్ గడ్డం సాయికిరణ్, సత్యరాజ్, తెలంగాణ సంపత్, బి. నవీన్, జి వెంకట్, నరసింహ, సుమన్, నరేందర్ శంకర్ లతోపాటు పెద్ద ఎత్తున బీసీ జేఏసీ నేతలు పాల్గొన్నారు.

## మేడ్చల్- మల్కాజ్గిరి కాంగ్రెస్ పార్టీ డీసీసీ రేస్ లో గడ్డం రవికుమార్



**ఉప్పల్, అక్టోబర్ 24 ( నమస్తే హైదరాబాద్):** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని ఉప్పల్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు గడ్డం రవికుమార్ శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. తాను మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవి రేసులో ఉన్నానని తనకు అవకాశం కల్పించాలని ముఖ్యమంత్రి కి ఈ సందర్భంగా విన్నవించారు. రవికుమార్ కాంగ్రెస్ పార్టీ కోసం చేసిన సేవలను ముఖ్యమంత్రికి వివరించారు. తనకు అవకాశం కల్పిస్తే మేడ్చల్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తానని వెల్లడించారు. సీఎం రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించారని గడ్డం రవికుమార్ మీడియాకు తెలిపారు.ఈ కార్యక్రమంలో జనంపల్లి వెంకటేశ్వర రెడ్డి, హబ్సిగూడ రెడ్డి సంఘం ప్రెసిడెంట్ గాయం శ్రీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితతో కలిసి లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకున్న వేముల చిన్న



**ఉప్పల్, అక్టోబర్ 24 ( నమస్తే హైదరాబాద్):** యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తో కలిసి జాగృతి నాయకులు ఉప్పల్ నియోజకవర్గ ఇన్చార్జ్ గోపు సదానంద్, సీనియర్ ఉద్యమ నాయకులు వేముల చిన్న, సంపత్ రావు, శివ తదితరులు లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఉద్యమ నాయకులు వేముల చిన్న మాట్లాడుతూ ఎమ్మెల్సీ కవిత నాయకత్వంలో కొనసాగే పోరాటంలో తాము పాలుపంచుకుంటామని వెల్లడించారు. ప్రజా సమస్యల పరిష్కారానికి జాగృతి అధ్యక్షురాలు అవసరమైన కార్యక్రమాలు చేపడుతున్నారని తెలిపారు.

# గ్యార్మీ ఉత్సవాలకు హాజరైన ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి





**ఉప్పల్, అక్టోబర్ 24 ( నమస్తే హైదరాబాద్):** ఉప్పల్ లోని విజయపురి కాలనీ లో మౌలానా ఇంట్లో జరిగిన గ్యార్మీ ఉత్సవాలకు ఉప్పల్ కార్పొరేటర్ మందముల రజిత పరమేశ్వర్‌రెడ్డిలిహాజరయ్యారు. ఉప్పల్ డివిజన్‌లోని విజయపురి కాలనీ లో గురువారం రాత్రి మౌలానా ఆధ్వర్యంలో గ్యార్మీ ఉత్సవాలు జరిగాయి. ఈ ఉత్సవాలకు రజిత పరమేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డిని ఉత్సవ కమిటీ ప్రతినిధులు ఘనంగా సత్కరించారు.

ఈ కార్యక్రమంలో తుమ్మల దేవి రెడ్డి, సల్ల ప్రభాకర్ రెడ్డి, సుంకు శేఖర్ రెడ్డి, అన్వర్ పాషా ,నాగూర్ పాషా,అఫ్జల్, వాయిద్, బోడిగా మల్లేష్ గౌడ్,మోహన్, ప్రశాంత్ రెడ్డి,శ్రీనివాస్, పాల్గొన్నారు.

# బోరబండ డివిజన్ పరిధిలో గడప గడపకు ఎన్నికల ప్రచారంలో మేడ్చల్ అర్బన్ జిల్లా అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్



**ఉప్పల్, అక్టోబర్ 24 ( నమస్తే హైదరాబాద్):** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో భాగంగా బిజెపి అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి గెలుపు కోసం బోరబండ డివిజన్ పరిధిలో దీపక్ రెడ్డి కి ఓటు వేసి గెలిపించవలసిందిగా కోరుతూ పలు కాలనీలలో బూత్ నంబర్ 314 ఇంచార్జ్, మేడ్చల్ అర్బన్ జిల్లా అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్ ఆధ్వర్యంలో గడప గడపకు ప్రచార కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక బిజెపి నాయకులు అభిషేక్ నాయక్, నందకిషోర్, చందు, రవి నాచారం డివిజన్ కిసాన్ మోర్చా నాయకులు రాజిరెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, డివిజన్ మహిళా మోర్చా అధ్యక్షురాలు మంజులవాణి, క్రాంతి కుమార్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గణపవరం లో ధాన్యం కొనుగోలు( ఐకెపి) కేంద్రం ప్రారంభోత్సవం.

**రైతులు పండించే ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది.**

**దళారులను నమ్మి రైతులు మోసపోవద్దు.**

**మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఈర్ల సీతారాంరెడ్డి.**

**నమస్తే హైదరాబాద్)** సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం కోదాడ మండలం గణపవరం గ్రామంలో తేదీ. 24-10-2025 శుక్రవారం రోజున గణపవరం సి.సి. ( కమ్యూనిటీ కో-ఆర్డినేటర్) పరిమళ మేడం మరియు ఐకెపి మహిళ సంఘ%శీ% సభ్యుల ఆధ్వర్యంలో ముఖ్య అతిథులుగా కోదాడ మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఈర్ల సీతారాంరెడ్డి, మరియు గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులతో కలసి ధాన్యం కొనుగోలు కేంద్రంను రిబ్బన్ కట్ చేసి ప్రారంభోత్సవం చేసినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మన తెలంగాణ రాష్ట్రం మన తెలంగాణ రాష్ట్రం "ప్రజా పాలనలో " మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి "మాట తప్పని" "మడిమ తిప్పని" అనే నినాదంతో మన రాష్ట్రంలో ఉన్న రైతాంగం సంతోషంతో ఉంటే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని వారికి ఈ సీజన్లో క్వింటా ధాన్యానికి 500 రూపాయలు బోనస్ ప్రకటించి ఇంతకుముందు ఇచ్చి ఇప్పుడు కూడా ఇవ్వటానికి నిర్ణయించి రైతుల కళ్ళలో ఎప్పుడూ ఆనందం చూడాలని మన ముఖ్యమంత్రి తపనతో ముందుకు వెళుతున్నారని, మరియు రైతులను తాలు, తేమ, అనే సాకులతో ఇబ్బందులు గురి చేయవద్దని ఈ ధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వహిస్తున్న వారు రైతులను ఎలాంటి ఇబ్బందులకు గురిచేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడానికి ప్రభుత్వం వెనకాడదని వారు తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో సి.సి. పరిమళ మేడం, దేవాలయం కమిటీ చైర్మన్ ఈర్ల, లక్ష్మారెడ్డి, మాజీ చైర్మన్ ఈర్ల నారపురెడ్డి, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాబి శెట్టి నాగప్రసాద్, గ్రామ శాఖ ఉపాధ్యక్షులు బండి చిన్నకోటయ్య, పిడమర్తి బిక్షం, బలుగూరి మైసయ్య, కత్తి వెంకటేశ్వర్లు, ఇరుగురి రామారావు, రవి యాదవ్, మాస్టర్ మైండ్స్ స్కూల్ కస్మాండెంట్ రోశయ్య, రవి, గురవయ్య, గ్రామ రైతులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ఐకెపి మహిళా సంఘ సభ్యులు వివో అధ్యక్షురాలు బి. అనిత, కార్యదర్శి బి. విజయ, కోశాధికారి జె. రమాదేవి, వివోఏ. రామసుశీల, ట్యాబ్ ఆపరేటర్ పి. రమాదేవి, కమిటీ సభ్యురాలు వి. లక్ష్మి మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# కాప్రా డివిజన్ గాంధీ నగర్ కాలనీకి చెందిన సత్యనారాయణ కుటుంబాన్ని పరామర్శించిన ఎంపీఆర్



**ఉప్పల్, అక్టోబర్ 24 ( నమస్తే హైదరాబాద్):** కాప్రా డివిజన్ గాంధీ నగర్ కాలనీ చెందిన కాంగ్రెస్ నాయకుడు సత్యనారాయణ తల్లి భాగ్యమ్మ మృతి చెందారు.విషయం తెలుసుకున్న ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి సత్యనారాయణ కుటుంబాన్ని పరామర్శించారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. కార్యక్రమంలో కాప్రా కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి ,డివిజన్ అధ్యక్షులు నాగ శేషు ,మేడ్చల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విఠల్ నాయక్,బాబు రావు,కొబారి నూరి నాగరాజ్,మల్లా రెడ్డి,శ్రీహరి,శ్రీధర్ రెడ్డి,వినోద్,శివ పాల్గొన్నారు.

# కానుగుబాయి తండాశ్రీ తుల్జాభవానీ మాత విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవంలో పాల్గొన్న టాస్క్ సి ఓ ఓ ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి





**నమస్తే హైదరాబాద్)** దేవాలయ అభివృద్ధికి రూ.3,00,000మూడు లక్షలతో సహకారం. శుక్రవారం కడ్తాల్ మండలం,కానుగుబాయి తండాలో నూతనంగా నిర్మాణం పూర్తి చేసుకున్న


శ్రీ తుల్జాభవానీ మాతా దేవాలయంలో అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమానికి హాజరైన. ఐక్యత ఫౌండేషన్ చైర్మన్,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు. టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి. పూజా కార్యక్రమంలో పాల్గొని,అమ్మవారి దర్శనం చేసుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించడం జరిగింది.ఈ సందర్భంగా సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ..

దేవాలయాలు మనలో ఆధ్యాత్మికతను పెంపొందించి,శాంతిని అందించే గొప్ప నిలయాలు అని,ఆలయాల అభివృద్ధికి అందరం సహకారం అందించాలని,మన సంస్కృతి సంప్రదాయాలను ముందుకు తీసుకెళ్తూ,భవిష్యత్ తరాలకు అందించే బాధ్యత మనందరిపై ఉందని తెలుపుతూ, కానుగుబాయి తండాలో నూతనంగా నిర్మాణం పూర్తి చేసుకున్న తుల్జాభవాని మాతా దేవాలయ అభివృద్ధికి తండా వాసుల,స్థానిక నాయకుల కోరిక మేరకు ఆలయ నిర్మాణానికి రూ.3,00,000/-మూడు లక్షలతో సహకారం అందించడం జరిగిందని,మొదటి విడతగా ఆలయ నిర్మాణానికి రూ.1,00,000 ఒక లక్ష చెక్ రూపకంగా అందించడంతో పాటు రెండో విడతగా ఆలయానికి రూ.2,00,000 రెండు లక్షలతో పెయింటింగ్ పనులు పూర్తి చేయడం జరిగిందని,ఆలయ అభివృద్ధిలో తనను భాగస్వామ్యం చేసినందుకు ఆలయ కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలుపుతూ,దేవాలయ అభివృద్ధికి తన సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని పేర్కొన్నారు.ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ..

మా తండా తుల్జా భవానీ మాత దేవాలయ నిర్మాణానికి సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డికి అడిగిన వెంటనే స్పందించి ఆలయ అభివృద్ధికి రూ.3,00,000 లతో సహకారం అందించారని,ఇంత త్వరితగతిన పెద్ద మొత్తంలో తోడ్పాటును అందించిన సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి కి ఎల్లపుడు రుణపడి ఉంటామని,వారికి భవిష్యత్ లో కూడా తోడుగా నడుస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో.

కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు భిక్య నాయక్,మాజీ ఉప సర్పంచ్ పాండునాయక్,ఆలయ కమిటీ సభ్యులు బిచ్య నాయక్,నర్సింగ్,లక్ష్మణ్,నరేష్,జన్య,రాజు, దేవుల మరియు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రెండు రోజుల పాటు మేఘా జాబ్ మేళా నిర్వహణ.- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి.




**నమస్తే హైదరాబాద్)** హుజూర్ నగర్ లో ఈ నెల 25 న ఒక రోజు నిర్వహించ తలపెట్టిన 'మెఘా జాబ్ మేళా' ను రెండు రోజుల కు పొడిగించడం జరిగింది. నిరుద్యోగ అభ్యర్థులు అంచనా కు మించి ఎక్కువ సంఖ్యలో హాజరయ్యే అవకాశం ఉన్నందున, అభ్యర్థులకు ఎటువంటి ఇబ్బంది, అసౌకర్యం కలగకుండా ఉండడం కోసం రెండవ రోజు కూడా మేఘా జాబ్ మేళా నిర్వహించబడును.

ఈ నెల 25, 26 వ తేదీ ల్లో రెండు రోజులు 'మెఘా జాబ్ మేళా' నిర్వహించబడును. కావునా గమనించగలరు.

మీ

నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి,

రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి. తెలంగాణ.

# అయ్యప్ప స్వామి హారతి కార్యక్రమం లో పాల్గొని, వేద పండితుల ఆశీర్వాదం... తీసుకున్న ఎమ్మెల్యే...



**నమస్తే హైదరాబాద్)** ఆలయ శిఖర, నూతన అయ్యప్ప స్వామి వారి విగ్రహ ప్రతిష్టపన మహోత్సవంలో భాగంగా శుక్రవారం ఇంజాపూర్ లోని శ్రీ గ్రామ సంరక్షణ ఆంజనేయ స్వామి దేవస్థానం కమిటీ సభ్యుల పిలుపు మేరకు ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి ఆలయాన్ని సందర్శించారు. ఆలయాన్ని సందర్శించిన ఎమ్మెల్యే , అయ్యప్ప స్వామి హారతి కార్యక్రమం లో పాల్గొని, వేద పండితుల ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ ఆలయ నిర్మాణానికి తమ వంతు కృషి చేస్తాను అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు చిలుక మధుసూదన్ రెడ్డి, గుండ్లపల్లి ధనరాజ్ గౌడ్, బొక్క వంశీధర్ రెడ్డి, కాకుమాను సునీల్, చెన్నా రెడ్డి పాల్గొన్నారు.

## గాదరి కిషోర్ ను విమర్శిస్తే సహించేది లేదు




**తిరుమలగిరి, అక్టోబర్ 24 (నమస్తే హైదరాబాద్ ప్రతినిధి):** తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ పై కాంగ్రెస్ నాయకులు చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని బి ఆర్ ఎస్ అనుబంధ ఎస్సీ సెల్ తిరుమలగిరి మండల శాఖ అధ్యక్షులు కందుకూరి బాబు అన్నారు. శుక్ర వారం ఆయన మండల కేంద్రంలోని విలేకరులతో మాట్లాడుతూ తుంగతుర్తి నియోజకవర్గాన్ని 10 సంవత్సరాలు అభివృద్ధి పథంలో నడిపించిన మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ పై కాంగ్రెస్ పార్టీ నాయకులు బూతు పదజాలంతో దూషించడం సరికాదని తమ ఊర్లలో వార్డు మెంబర్ కూడా గెలవలేనివాడు కూడా ఇష్టం వచ్చినట్టుమాట్లాడుతున్నారని నోరు అదుపులో పెట్టుకోవాలని మండిపడ్డారు. భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి మాజీ మంత్రులు బీఆర్ఎస్ పార్టీ అగ్రనేతలు కేటీఆర్ , హరీష్ రావులపై బూతు పదజాలంతో ఇష్టానుసారం మాట్లాడేదాన్ని మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ మీడియా సమావేశం ద్వారా ఆయన పద్ధతిలోనే ఖండించారని గతంలో చామల కిరణ్ కుమార్ రెడ్డి జడ్పిటిసి గా ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ చేసింది నిజం కాదా వంకాయ గుర్తు వచ్చింది నిజం కాదా 100 ఓట్లు వచ్చింది నిజామా కాదా అని ప్రశ్నించారు. గాదరి కిషోర్ ను విమర్శిస్తే కాంగ్రెస్ అధిష్టానం పదవులు ఇస్తుందని, సోషల్ మీడియా ద్వారా గుర్తింపు పొందుతారని భ్రమలో ఇష్టానుసారం మాట్లాడుతున్నారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ నాయకుల దాడులకు పిట్ట బెదిరింపులకు భయపడేవారు ఎవరూ లేరని బీఆర్ఎస్ కార్యకర్తలు కూడా అన్నిటికి సిద్ధంగానే ఉన్నారని దాడులకు ప్రతి దాడులు చర్యలకు ప్రతి చర్యలు కచ్చితంగా ఉ ంటాయని తస్మా జాగ్రత్త అని హెచ్చరించారు. సోషల్ మీడియా ద్వారా గాదరి కిషోర్ పై బూతు పదజాలంతో దుర్భాషలాడిన వ్యక్తులు బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

## మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి.
## చైర్మన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్.



**నమస్తే హైదరాబాద్ :**సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ నియోజకవర్గం, హుజూర్నగర్ పట్టణంలో తేదీ.25-10-2025 నుండి 26-10-2025 వరకు (శనివారం, ఆదివారం) రెండు రోజులు నిర్వహించనున్న మెగా జాబ్ మేళాను నిరుద్యోగ యువతీ, యువకులు సద్వినియోగం చేసుకోవాలని కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్ శుక్రవారం పత్రికా ప్రకటనలో కోరారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ టెన్త్ నుండి ఎంబీఏ వరకు చదివి,18-40సం.రాల మధ్య వయస్సు కలిగిన ప్రతి నిరుద్యోగి క్యూఆర్ కోడ్ ద్వారా తప్పకుండా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు.అలాగే తమ వెంట ఐదు సెట్లు రెస్యూమ్ లు తీసుకెళ్లాలని సూచించారు.ఈ జాబ్ మేళాలో పాల్గొంటే నిరుద్యోగులు ఉద్యోగం పొందే అవకాశం ఉందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో నిరుద్యోగ సమస్యను పరిష్కరించడానికి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి ఇద్దరు కలిసి ప్రత్యేకమైన చొరవతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని అన్నారు. అభివృద్ధి కార్యక్రమాలతో పాటు అనేక రంగాలలో మన జిల్లాలో హుజూర్నగర్, కోదాడ ను అభివృద్ధి చేయడానికి మంత్రి ఉ త్తమ్ ఎమ్మెల్యే పద్మావతి లు అహర్నిశలు కృషి చేస్తున్నారని చైర్ పర్సన్ తిరుపతమ్మ తెలిపారు.

## 108 అంబులెన్స్ లో ప్రసవం



**నమస్తే హైదరాబాద్ :** కల్వకుర్తి మండలం ఎలికట్ట గ్రామానికి చెందిన మహేశ్వరి భర్త మల్లేష్ 25 సం: పురిటి నొప్పులు రావడంతో 108 అంబులెన్స్ కు ఫోన్ చేయగా కల్వకుర్తి అంబులెన్స్ సంఘటన స్థలానికి చేరుకొని కల్వకుర్తి హాస్పిటల్కు వెళుతుండగా మార్గమధ్యంలో కురుమిద్ద శివారులో అంబులెన్స్ సిబ్బంది ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ వరప్రసాద్ పైలట్ అశోక్ అంబులెన్స్ లో డెలివరీ చేయడం జరిగింది ఆమెకు నాలుగవ సంతానం పాప జన్మించడం జరిగింది తల్లి బిడ్డ క్షేమంగా కల్వకుర్తి హాస్పిటల్కు 108 అంబులెన్స్ లో తరలించడం జరిగింది

## చిలుకూరులో నేలకొరిగిన వరి పైరు రైతులు ఆవేదన

**నమస్తే హైదరాబాద్ :** సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం చిలుకూరు మండల కేంద్రం నుండి బేతావోల్, జెర్రిపోతుల గూడెం, వెళ్లే దారిలో ఉన్న వరి పొలాలు, గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా నేలకొరిగాయి . పంట చేతికి వచ్చే సమయంలో వర్షాలు రావడంతో తీవ్ర నష్టం వాటిల్లిందని రైతులు ఆవేదన, ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి నష్టపోయిన రైతులను ఆదుకోవాలని అన్నదాతలు వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో బేతావోలు వెళ్లే రోడ్డులో పొలాల రైతులు పాల్గొన్నారు.

## సైబరాబాద్ పోలీసులు విద్యార్థుల కోసం ఓపెన్ హౌస్ నిర్వహణ....
### పోలీస్ సంస్మరణ వారోత్సవంలో భాగంగా...





**నమస్తే హైదరాబాద్ :** శుక్రవారం 24.10.2025 సైబరాబాద్ పరేడ్ గ్రౌండ్స్లో పోలీసింగ్ మరియు ప్రజా భద్రత గురించి విద్యార్థులకు అవగాహన కల్పించడానికి ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించారు.సైబరాబాద్లోని మహిళలు . పిల్లల భద్రతా విభాగం.డబ్ల్యూ. సి ఎస్ డబ్ల్యూ కి చెందిన డిసిపి సృజన కర్ణం ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు.విద్యార్థులను ఉద్దేశించి డిసిపి సృజన కర్ణం మాట్లాడుతూ, విద్యా విషయాలపై మాత్రమే కాకుండా సామాజిక సమస్యలను అర్థం చేసుకోవడంపై మరియు శాంతిభద్రతలను కాపాడటంలో పోలీసుల పాత్రపై కూడా దృష్టి పెట్టాలని కోరారు. ప్రతి విద్యార్థి పోలీస్ స్టేషన్ ఎలా పనిచేస్తుందో మరియు ప్రజా భద్రతను నిర్ధారించడానికి పోలీసులు ఎలా పనిచేస్తారో తెలుసుకోవాలని డీసీపీ అన్నారు.సైబరాబాద్ పరిధిలోని ఐదు జోన్ల నుండి సన్షైన్ గ్లోబల్ స్కూల్, ఇండియన్ పీపుల్ స్కూల్, శ్రీ గౌతమ్ హై స్కూల్ మరియు ఇతర పాఠశాలల నుండి దాదాపు 550 మంది విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.బాంబు డిస్పోజల్ బృందం బాంబు సూట్, బాంబు దుప్పటి, వాహన శోధన అద్దం మరియు వివిధ మెటల్ డిటెక్టర్లతో సహా బాంబు గుర్తింపు మరియు డిస్పోజల్ పరికరాలను ప్రదర్శించింది. స్నిఫర్ డాగ్లు తమ పేలుడు గుర్తింపు నైపుణ్యాలను ప్రదర్శించగా, బృందాలు ఎన్ ఎల్ జెడి మరియు ఎఫ్ ఓ ఎస్ ఎస్ వంటి అధునాతన సాధనాల వినియోగాన్ని వివరించాయి.ఈ ఈవెంట్లో బ్యాండ్ డ్రిల్, మౌంటెడ్ పోలీసులచే గుర్రపు స్వారీ ప్రదర్శన మరియు స్పెషల్ పార్టీచే సైలెంట్ డ్రిల్ ఉన్నాయి, విద్యార్థులకు పోలీసు జీవితంపై ఒక ప్రత్యేక సంగ్రహావలోకనం అందించారు.ఈ కార్యక్రమంలో కార్ హెడ్క్వార్టర్స్ ఏ డి సి పి షమీర్, కార్ హెచ్ క్యూ టీఆర్ఎస్ ఏసిపి అరుణ్ కుమార్,డబ్లు. సి .డబ్బులు ఇన్స్పెక్టర్ యాదయ్య, ఏ హెచ్ టి యు ఇన్స్పెక్టర్ జేమ్స్ బాబు, ఎం టి ఓ %×% ఆర్ ఐ ప్రశాంత్ బాబు, ఎం టి ఓ %××% ఆర్ ఐ వీరలింగం, స్టోర్స్ ఆర్ ఐనాగరాజు రెడ్డి, ఈస్టేట్ ఆఫీస్ ఆర్ ఐ హిమాకర్, ఎస్టేట్ ఆఫీస్ ఆర్ ఐ హిమాకర్, ఎస్టేట్ ఆఫీస్ స్పెషల్ అడ్మిన్, ఆర్ ఐ హిమాకర్, జంగయ్య, ఇతర అధికారులు. పాల్గొన్నారు.

## ఆకాల వర్షంతో పడిపోయిన పంటలను పరిశీలించి నష్టపరిహారం 30 వేలు చెల్లించాలి మాజీ ఎమ్మెల్యే జూలకంటి

**నమస్తే హైదరాబాద్ :** ఆకాల వర్షాలతో నష్ట పోయిన రైతులకు ఎకరానికి 30 వేలు పరిహారం ఇవ్వాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రెడ్డి అన్నారు. శుక్రవారం మిర్యాలగూడ మండలం లోని ఐలాపురం గ్రామ శివారులో ఆకాల వర్షాలతో పడిపోయిన పంట పొలాలను ఆయన పరిశీలించారు. నేరుగా పంట పొలాల్లోకి వెళ్లి నేలకొరిగిన పొలాలను పరిశీలించి రైతులకు జరిగిన నష్టాన్ని అడిగితెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఎన్నో కష్టాలు పడి పంటలు సాగు చేసుకుంటున్నా ప్రకృతి వైపరీత్యాల కారణంగా అకాల వర్షాలతో చేతికొచ్చిన పంటలు పడిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఎకరానికి 40 వేల కు పైగా పెట్టుబడి పెట్టారని తీరా ఇప్పుడు ఆకాల వర్షాలతో పంట మొత్తం దెబ్బతిన్నదన్నారు. గత 3 రోజులుగా కురుస్తున్న అకాల వర్షాలతో నల్గొండ జిల్లా వ్యాప్తంగా సుమారు రెండు లక్షల ఎకరాల పత్తి, వరి, ఇతర పంటలు దెబ్బతిన్నాయన్నారు. నష్ట పోయిన పంటలకు ఎకరానికి 30 వేలు పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. క్షేత్ర స్థాయిలో వ్యవసాయ అధికారులు పర్యటన చేసి విచారణ జరిపి నష్టపోయిన రైతులకు పరిహారం అందించి ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు మూడవత్ రవి నాయక్, పాదూరి శశిధర్ రెడ్డి, గోవింద్ రెడ్డి, కోట శ్రీనివాస్ రెడ్డి, మాజీ



సర్పంచ్ సాయన్న, హనుమ నాయక్, చిన్న సాయన్న, నాగేశ్వర రావు నాయక్, వెంకటేశ్వర్లు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ హైటెక్ సిటీ యశోద హాస్పిటల్ పార్కిన్సన్ వ్యాధి చికిత్స- డాక్టర్ ఆలుగోలు రాజేష్

**నమస్తే హైదరాబాద్ :** పార్కిన్సన్ వ్యాధి అనేది మెదడుకు సంబంధించిన ప్రగతిశీల వ్యాధి అని హైదరాబాద్ హైటెక్ సిటీ యశోద హాస్పిటల్ న్యూరో స్పెషలిస్ట్ డాక్టర్ ఆలుగోలు రాజేష్ అన్నారు. ఆయన శుక్రవారం జిల్లా కేంద్రంలోని మనోరమహోటల్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు ఈ వ్యాధి ఎక్కువగా నలభై ఏళ్లు పైబడిన వాళ్లకు సోకుతుందని ఈ వ్యాధి సోకితే ఎక్కువగా వణుకుడు సంభవించి ఎలాంటి పని కూడా చేయలేదన్నారు దీని గుర్తించి ముందస్తుగానే చికిత్స చేపిస్తే మంచి ఎక్కువ సంవత్సరాలు బతికే అవకాశం ఉంటుందని దీనిపై అవగాహన లేక త్వరగా మృత్యువాత పడుతున్నట్లు తెలిపారు. దీనికి సంబంధించిన మా హాస్పిటల్ లో ప్రత్యేక విభాగం తెలిపిన ఆయన పదేళ్లల్లో వెయ్యి మందికి ఈ చికిత్స చేసినట్లు తెలిపారు. అయితే దీనిపై అవగాహన లేకనే చాలామంది ప్రాణాలు కోల్పోతున్నట్లు ఆయన తెలిపారు. మానవ శరీరంలో ఆల్జీమర్స్ తర్వాత అత్యంత ప్రమాదకరమైన నరాల వ్యాధి పార్కిన్సన్ వ్యాధి అన్నారు. కోటి జనాభాలో కనీసం 7,000 మందికి సోకుతున్నట్లు తెలిపిన ఆయన ఇటీవల కాలంలో యువకులు కూడా సోకుతున్నట్లు తెలిపారు. ఇది జన్యు మరియు పరిసర పరస్పర చర్య వల్ల ఏర్పడుతున్న వ్యాధిగా నమ్ముతున్నామన్నారు. ఈ వ్యాధి సోకిన వాళ్ళ శరీరంలో వణుకు లేదంటే శరీరం మందగించడం, కష్టంగా నడవడం, మలబద్ధకం, వాసన కోల్పోవడం వంటి




గుర్తించామన్నారు. ఇది ప్రాథమిక స్థాయిలో గుర్తిస్తే మందులతో నయం చేయవచ్చని లేదంటే సర్జన్ చేయాల్సి వస్తుందని తెలిపారు. ఈ సమావేశంలో చంద్రకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## హసన్ పర్తిలో అనాధ వృద్ధుల ఆదరణ దినోత్సవం







**నమస్తే హైదరాబాద్ :** బాలవికాస సాంఘిక సేవా సంస్థ ఆధ్వర్యంలో అనాధ వృద్ధుల ఆధరణ దినోత్సవం వేడుకలను ఈరోజు హసన్ పర్తి లోని ఇందిరా కాలనీ మినీ కమిటీ హాల్ లో నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రోగ్రాం కోఆర్డినేటర్ తుమ్మ జ్యోతి కిరణ్ హాజరై,ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు అనంతరం ఆమె మాట్లాడుతూ బాలవికాస మహిళా ప్రోగ్రాం నుండి హసన్ పర్తి మండలం లోని వివిధ గ్రామాల నుండి, మరియు ఎల్కతుర్తి మండలంలోని వివిధ గ్రామాల నుండి కొడుకులు బిడ్డలు లేని అనాధ వృద్ధులను గుర్తించి వారి జీవిత మనగడను గుర్తించి, వారి శ్రేయస్సు కోసం మన బాలవికాస సాంఘిక సేవా సంస్థ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం ఒక్కొక్కరికి 2500 రూపాయల ఖర్చుపెట్టి అనాధ వృద్ధులను ఆదరిస్తున్నది మన బాలవికాస, ఇలా రెండు మండలాలలో నుండి మొత్తం వృద్ధుల సంఖ్య 43 మందికి మొత్తం రూపాయలు10 750 రూపాయల ఖర్చుతో ఈ ప్రోగ్రాం చేయడం జరిగింది ఈ డబ్బులను మన గ్రామాలలో ఉన్న మంచి మనసున్న దాతలను కలిసి ఈ ప్రోగ్రాం గురించి వారికి చెప్పి కొడుకులు బిడ్డలు లేని అనాధ వృద్ధుల పరిస్థితిని వివరించి, వారికి తోచిన విధంగా వారికి ఆర్థిక సహాయం చేయాలని వారిని అడగగా వారు ఇచ్చిన రూపాయలను సేకరించి మనసున్న దాతల సహకారంతో ఈ ప్రోగ్రాంను ప్రతి సంవత్సరం ఘనంగా నిర్వహించడం జరుగుతుంది అని రెండు మండలాలలో వివిధ గ్రామాల నుండి ఈ అనాధ వృద్ధుల ప్రోగ్రాం కు దాతలుగా మారి ఆర్థిక సహాయం చేసిన వారందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షురాలు ఏ శాంతి, కిరణ్, రవి, పి. మల్లేశం, డాక్టర్లు తేజస్విని, సువర్ణ, బండారి శేఖర్, కృపాకర్, యూనియన్ బ్యాంక్ స్టాఫ్ కుమార్, నరేష్, బాలవికాస మండల కోఆర్డినేటర్స్ రమ, శోభ, పద్మ, రూప, మహేశ్వరి, అనాధ వృద్ధులు, వివిధ గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు

# వైద్య విద్యార్థినికి ఆర్థిక సాయం, కత్రం చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు శ్రీకాంత్ రెడ్డి



**నమస్తే హైదరాబాద్ :** సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం చిలుకూరు మండల కేంద్రంలోని జెర్రిపోతుల గూడెం నివాసిని నవ్య జాతీయస్థాయి మెడికల్ నీట్-2025 పరీక్షలో ఉత్తమ ప్రతిభ చూపి ఉస్మానియా మెడికల్ కళాశాలలో ఎంబీబీఎస్ సీటు సాధించిన నిరు పేద విద్యార్థినికి కత్రం చారిటబుల్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు కత్రం శ్రీకాంత్ రెడ్డి,ఆర్థిక సాయం అందించారు. సూర్యాపేట జిల్లా చిలుకూరు మండలం జెర్రిపోతులగూడెంలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు డాక్టర్ జాస్తి సుబ్బారావు. చేత వైద్య విద్యార్థినికి మొదటి సంవత్సరం ఫీజు, హాస్టల్ వసతికి రూ.90 వేలను చెక్కు రూపంలో అందించారు.జెర్రిపోతులగూడెం గ్రామానికి చెందిన గాలి సైదులు కుమార్తె నవ్య నీట్-2025 పరీక్షలో రాష్ట్ర స్థాయిలో 502 ర్యాంక్ సాదించింది. ఇటీవల నిర్వహించిన కౌన్సెలింగ్ లో నవ్యకు హైదరాబాద్ లోని ఉస్మానియా మెడికల్ కళాశాలలో ఎంబీబీఎస్ సీటు వచ్చింది. అయితే నిరుపేద కుటుంబానికి చెందిన నవ్య తల్లిదండ్రులకు కళాశాల ఫీజు చెల్లించేందుకు స్తోమత లేకపోవడంతో ఈ విషయం తెలుసుకున్న అనంతగిరి మండలం కిష్టాపురం గ్రామానికి చెందిన కత్రం చారిటబుల్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు కత్రం శ్రీకాంత్ రెడ్డి నవ్యకు ఎంబీబీఎస్ మొత్తం ఫీజు చెల్లించేందుకు ముందుకు వచ్చారు. ఈ క్రమంలో మొదటి సంవత్సరానికి సంబందించిన రూ.90 వేల చెక్కును శుక్రవారం జెర్రిపోతులగూడెంలో నిర్వహించిన కార్యక్రమంలో కోదాడలోని ప్రముఖ వైద్యులు డాక్టర్ సుబ్బారావు చేతుల మీదుగా నవ్యకు అందించారు. ఈ సందర్భంగా డాక్టర్ సుబ్బారావు మాట్లాడుతూ ఒక నిరుపేద విద్యార్థిని వైద్య విద్య కలను నెరవేర్చేందుకు ముందుకు వచ్చిన కత్రం శ్రీకాంత్ రెడ్డి అభినందనీయుడన్నారు. తాను పుట్టి పెరిగిన ప్రాంతంలో విద్య, వైద్య సేవలు అందిస్తున్న శ్రీకాంత్ రెడ్డి సేవలను డాక్టర్ సుబ్బారావు కొనియాడారు.

ఈ సందర్భంగా సాయం పొందిన విద్యార్థిని నవ్య మాట్లాడుతూ తనకు నీట్ పరీక్షలో ఉత్తమ్ ర్యాంక్ వచ్చినా తన కుటుంబ ఆర్థిక పరిస్థితి దృష్ట్యా తాను మెడికల్ కాలేజీలో అడుగు పెడతానని అనుకోలేదన్నారు. కానీ శ్రీకాంత్ రెడ్డి వల్ల తన ఎంబీబీఎస్ కల నెరవేరుతోందన్నారు. ఆయన ఇచ్చిన స్పూర్తితో ఎంబీబీఎస్ పూర్తి చేసి తనలాంటి పేదలకు సేవ చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కత్రం చారిటబుల్ ఫౌండేషన్ ప్రతినిధులు కత్రం కిరణ్ రెడ్డి, ముడియాల
సత్యనారాయణ రెడ్డి, బుడిగ రామాంజనేయులు, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, కత్రం ఆరోగ్యసేవ సిబ్బంది, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్లు చట్టబద్ధంగా 42% అమలు చేయాలి.

**బీసీల రిజర్వేషన్ అడ్డుకుంటున్నటువంటి కొంతమంది నాయకుల కుట్రలు మానుకోవాలి.**

**గవర్నర్ బీసీ బిల్లు అయినా ఆమోదించండి లేకుంటే గవర్నర్ పదవికి రాజీనామా చేయండి అసెంబ్లీ లో చట్టం చేసిన బీసీ రిజర్వేషన్లు అంశాన్ని ఇన్ని రోజులు నచ్చడం సరికాదు..**



**నమస్తే హైదరాబాద్ :** తెలంగాణ యూత్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు సొంటం శశి కుమార్ గౌడ్.శుక్రవారం ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ని కలిసి రాష్ట్రంలో జరుగుతున్న రిజర్వేషన్ల కుట్రలపై చర్చించడం జరిగింది. కేంద్ర ప్రభుత్వం వెంటనే రాష్ట్రంలో జరుగుతున్న బీసీ సంఘాల ఉద్యమాలపై నివేదికను తీసుకొని ఈ అంశాన్ని నీరుకర్చీకుండా బీసీ బిల్లును ఆమోదం తెలుపాలని తెలంగాణ యూత్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు సొంటం శశి కుమార్ గౌడ్ డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బాధగోని శేఖర్ గౌడ్, మల్లేష్, వివేక్ చారి తదితరులు పాల్గొన్నారు

# జాబ్ మేళా విధులు బాధ్యతాయుతంగా సక్రమంగా నిర్వహించాలి

## జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్





**నమస్తే హైదరాబాద్ :** మెగా జాబ్ మేళాకు విధులు కేటాయించిన గ్రామ పాలన అధికారులు, పంచాయతీ సెక్రటరీలు వారికి కేటాయించిన విధులు బాధ్యతాయుతంగా, సక్రమంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ తేజాస్ నంద్ లాల్ పవర్ అన్నారు.

శుక్రవారం హుజూర్నగర్ టౌన్ హాల్ లో రేపు, ఎల్లుండి 2 రోజులు జరిగే మెగా జాబ్ మేళా సందర్భంగా విధులు కేటాయించిన గ్రామ పాలన అధికారులు, పంచాయతీ సెక్రెటరీలను ఉద్దేశించి మాట్లాడుతూ విధులు కేటాయించిన ఉద్యోగులు సక్రమంగా ,బాధ్యతగా విధులు నిర్వహించాలని ,ప్రభుత్వ నోడల్ అధికారులుగా తమకు కేటాయించిన రిజిస్ట్రేషన్, ఇంటర్వ్యూ స్టాల్స్ వద్ద అభ్యర్థులకు సంబంధించిన అప్లికేషన్స్ అందజేయాలని, ఇంటర్వ్యూకు హాజరైన అభ్యర్థి పేరు, సెల్ నెంబర్ నమోదు చేసుకోవాలని, వారి అర్హతను బట్టి వారిని ఆయా కంపెనీల స్టాల్స్ వద్దకు పంపించాలని, కంపెనీవారు వారి అర్హతను బట్టి జాబ్ ఇస్తారని, జాబ్ వచ్చిన వారి పేరును, రాని వారి పేరును నమోదు చేసుకోవాలని చెప్పారు.జాబ్ మేళలో పాల్గొనే ప్రతి ఒక్కరికి ఉపాధి కల్పించడమే ఈ జాబ్ మేళా ఉద్దేశమని, అందుకుగాను కేటాయించిన బాధ్యతలను సక్రమంగా నిర్వహించి జాబ్ మేళాను విజయవంతం చేయాలని కలెక్టర్ అన్నారు.ఈ కార్యక్రమంలో హుజూర్నగర్ ఆర్డిఓ శ్రీనివాసులు, కోదాడ ఆర్డీవో సూర్యనారాయణ, డి ఇ ఇ టి అసిస్టెంట్ డైరెక్టర్ వంశీ పాల్గొన్నారు.

# మాచర్ల పట్టణ నూతన సిఐగా వెంకటరమణ బాధ్యతలు స్వీకరణ





**నమస్తే హైదరాబాద్ :** మాచర్ల పట్టణ నూతన సిఐగా వెంకటరమణ గురువారం బాధ్యతలు చేపట్టారు.గతంలో ఆయన పట్టణ ఎస్ఐగా విధులు నిర్వహించి ఇటీవల పదోన్నతి పొందారు.ఈ సందర్భంగా సిఐ వెంకటరమణ మాట్లాడుతూ పట్టణం లో పటిష్ట లా అండ్ ఆర్డర్ కు కృషి చేస్తానన్నారు.లా లాండ్ ఆర్డర్ కు విఘాతం కలిగించే వ్యక్తులపై చట్టపరంగా కఠిన చర్యలు ఉంటాయన్నారు. ముఖ్యంగా పట్టణంలో ట్రాఫిక్ సమస్యపై ప్రత్యేక దృష్టి సారి స్తామన్నారు.అలాగే చట్ట వ్యతిరేక కార్యక్రలాపాలకు పాల్పడే వారిపై ఉక్కుపాదం తప్పదన్నారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన సిఐ వెంకటరమణను పట్టణ పోలీసులు,సిబ్బంది, మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

# మున్సిపల్ కార్మికులకు వేతనాలు పెంచాలి.

## టి యు సి ఐ జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి రవి





**నమస్తే హైదరాబాద్ :** మున్సిపల్ కార్మికులకు నెలకు 26వేలు కనీస వేతనం ఇవ్వాలని మరియు ఇతర సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ ప్రగతిశీల మున్సిపల్ వర్కర్స్ యూనియన్(టీయూసిఐ) రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా మున్సిపల్ కార్మికులతో తొర్రూర్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి,ఇంచార్జ్ మేనేజర్ కట్టస్వామి కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది.


ఈ సందర్భంగా టీయూసీఐ మహబూబాబాద్ జిల్లా జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి రవి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 13 మున్సిపల్ కార్పొరేషన్లలో, 128 మున్సిపాలిటీలలో సుమారు 65 వేల మంది కార్మికులు శానిటేషన్ మరియు ఇతర పనులు చేస్తున్నారన్నారు. వారికి పెరిగిన ధరలకు అనుగుణంగా జీతాలు పెంచడం లేదన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మున్సిపల్ కార్మికులకు నెలకు 21000/-, ఇతర అలివేన్సులు 05 వేలు మొత్తం కలిపి 26,000/- చెల్లిస్తున్నారన్నారు. తెలంగాణ ప్రభుత్వం హైదరాబాద్ జీహెచ్ఎంసీలో నెలకు 19వేలు ఇస్తూ, రాష్ట్రంలోని ఇతర మున్సిపాలిటీలలో కేవలం 15,600/- మాత్రమే చెల్లిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మున్సిపల్ కార్మికులను సత్కరిస్తూ, శాలువాలు కప్పి పొగడ్తల్లో ముంచెత్తుతున్నారు తప్ప, జీతాలు పెంచడంలేదని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే మున్సిపల్ కార్మికులకు నెలకు 26 వేలకు వేతనాలను పెంచాలని డిమాండ్ చేశారు. ప్రమాద ఇన్సూరెన్స్ 20 లక్షలు, అంత్యక్రియల ఖర్చు 20వేలు ఇవ్వాలన్నారు. ఈఎస్ఐ పథకాన్ని ప్రవేటు ఆసుపత్రులకు అనుసంధానం చేయాలన్నారు. పర్మినెంట్ ఉద్యోగులకు ఇస్తున్న రక్షణ పరికరాలైన గ్లౌజులు, షూస్, టార్చ్ లైట్స్, అప్రాన్స్, మాస్కులు, సబ్బులు, నూనెలను అవుట్సోర్సింగ్ కార్మికులకు వెంటనే ఇవ్వాలన్నారు. ఏజెన్సీ వ్యవస్థ రద్దు చేసి, నేరుగా మున్సిపల్ శాఖ నుండి వేతనాలు ఇవ్వాలన్నారు.

కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్, ఎన్.ఎం.ఆర్ కార్మికులను రెగ్యులర్ చేయాలన్నారు. మున్సిపల్ కార్మికుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని, లేనిచో త్వరలోనే యూనియన్ ఆధ్వర్యంలో
చలో హైదరాబాద్ నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రగతిశీల మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అర్వపల్లి వెంకన్న తొర్రూర్ యూనియన్ అధ్యక్షులు మంగళపల్లి రామస్వామి తోపాటు రామ నర్సయ్య,మాచర్ల మురళిధర్మారపు రాజు గుడెల్లి సోమయ్యమంగళపల్లి రాములుమలిచేటి యాకయ్యసోమయ్య వెంకన్నవంగాలచంద్రమ్మమంగళపల్లిరమ నగర కంటి వెంకటమ్మ ,నరసమ్మస్వరూప
పల్ల సోమక్క తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాల నేపథ్యంలో సుందరయ్య కాలనీలో పర్యటిస్తున్న మున్సిపల్ కమిషనర్





**నమస్తే హైదరాబాద్ :** సుందరయ్య కాలనీలో నివాసం ఉంటున్న ప్రజల యొక్క సమస్యలని తెలుసుకొని వెంటనే అక్కడ రోడ్లపై నిలిచి ఉన్న వర్షపు నీటిని పక్కకి మళ్లించేందుకు తగు ఏర్పాటు చేయుటకు, రోడ్లపై ఉన్న చిల్ల చెట్లు తొలగించుటకు సానిటరీ ఇన్స్పెక్టర్ వారికి ఆదేశాలు జారీ చేసి ఉన్నారు మరియు అదే రోడ్డులో పల్లంగా ఉన్న చోట వర్షం ఆగిన వెంటనే మట్టి వేయించుటకు మునిసిపల్ అసిస్టెంట్ ఇంజనీర్ వారికి ఆదేశాలు జారీ చేసి ఉన్నారు. అదేవిధంగా ఈరోజు సుందరయ్య కాలనీ, ఏకలవ్య కాలనీ, డ్రైవర్స్ కాలనీ, రాజ్యలక్ష్మి కాలనీ తదితర ప్రాంతాల్లో వర్షాల వల్ల ప్రజలు ఇబ్బంది పడు ప్రాంతాలలో పర్యటిస్తున్న మున్సిపల్ కమిషనర్....

# డొంకరాయి నుంచి 4 వేల క్యూసెక్కులు విడుదల

**నమస్తే హైదరాబాద్ :** సీలేరు కాంప్లెక్సు పరిధిలోని డొంకరాయి జలాశయం నుంచి నాలుగు వేల క్యూసెక్కుల నీటిని శుక్రవారం నుంచి విడుదల చేస్తున్నారు. అల్పపీడనం ప్రభావంతో ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాలకు జలాశయానికి ఇన్ఫ్లో ఎనిమిది క్యూసెక్కులు వచ్చి చేరుతోంది. జలాశయం పూర్తిస్థాయి నీటిమట్టం 1037 అడుగులు కాగా, ప్రస్తుతం 1036.60 అడుగులకు చేరుకుంది. దీంతో జెన్కో అధికారులు అప్రమత్తమై గురువారం రాత్రి ఒక గేటు ద్వారా 2 వేలు క్యూసెక్కులు విడుదల చేశారు. అయితే భారీగా ఇన్ఫ్లో వస్తుండడంతో శుక్రవారం ఉదయం నుంచి జలాశయం ఆరు, ఏడు గేట్లు ఎత్తి 4 వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నామని జెన్కో అధికారులు తెలిపారు. అలాగే పొల్లూరు జలవిద్యుత్ కేంద్రానికి విద్యుదుత్పత్తి కోసం మరో నాలుగు వేల క్యూసెక్కులను విడుదల చేస్తున్నామన్నారు.



## ఓట్ చోరీ పై జిల్లాలో 60 వేల సంతకాల సేకరణ చేపట్టిన కాంగ్రెస్ శ్రేణుల సంతకాల సేకరణ ప్రతులను పిసిసి చీఫ్ షర్మిల రెడ్డి అందజేసిన జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ సైదా





**నమస్తే హైదరాబాద్ :** ఒంగోలు లోక్సభ ప్రతిపక్ష నేత కాంగ్రెస్ పార్టీ జాతీయ మాజీ అధ్యక్షులు శ్రీ రాహుల్ గాంధీ , నేతృత్వంలో బిజెపి ప్రభుత్వం మోడీ ఎలక్షన్ కమిషన్ కలిసి ప్రతిపక్ష పార్టీల కు చెందిన ఓట్లను దేశవ్యాప్తంగా అనేక రాష్ట్రాల్లో తొలగిస్తున్నందుకు నిరసనగా ఆయన చేపట్టిన నిరసన ఉద్యమానికి సంఘీభావంగా ఏపీ సి సి శ్రీమతి వైఎస్ షర్మిలారెడ్డి ఆదేశాలు మేరకు ప్రకాశం జిల్లా ఒంగోలు పార్లమెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలలో 60 వేలకు పైగా సంతకాలు సేకరణ చేపట్టి మొదటి విడతగా నిన్న విజయవాడలో ఏపీసీసీ చీఫ్ శ్రీమతి వైఎస్ షర్మిల రెడ్డి అధ్యక్షతన జరిగిన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్లు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, జిల్లా ఇన్చార్జిల సమావేశంలో శ్రీమతి షర్మిల రెడ్డి ,కి, అలాగే రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మస్తానోలి కి అందజేసినట్లు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైదా తెలిపారు.

సంతకాల సేకరణ రెండో విడతగా ఈనెల 30వ తారీకు వరకు పొడిగించినట్లు ఆయన తెలిపారు జిల్లాలో లక్ష సంతకాల సేకరణ లక్ష్యంగా చేసుకొని ఈనెల 30వ తేదీ లోపల వివిధ నియోజకవర్గాల కాంగ్రెస్ పార్టీ బాధ్యులు, సమన్వయకర్తలు, మండల పట్టణ పార్టీ అధ్యక్షులు, అనుబంధ సంఘాల నాయకులు బాధ్యతలు తీసుకొని తమకు ఇచ్చినటువంటి టార్గెట్ ప్రకారం ఇంటింటికి వెళ్లి సంతకాల సేకరణ చేపట్టాలని సైదా కోరారు. జిల్లాలో సంతకాల సేకరణ కార్యక్రమాన్ని ఇప్పటివరకు నిర్వహించిన నియోజకవర్గ సమన్వయకర్తలకు మండల పట్టణ పార్టీ అధ్యక్షులకు జిల్లా కమిటీ సభ్యులకు అనుబంధ విభాగాల అధ్యక్షులకు సైదా ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు....

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి! డి ఇ ఇ. రాఘవేంద్ర



**నమస్తే హైదరాబాద్ :** గత కొన్ని రోజుల నుండి వర్షాలు పడటం వల్ల విద్యుత్ శాఖ ప్రజలకు ఆంధ్రప్రదేశ్ విద్యుత్ శాఖ కొన్ని జాగ్రత్తలు సూచించింది. ప్రజల అప్రమత్తంగా ఉండాలని పట్టణ విద్యుత్ శాఖ డిఇఇ రాఘవేంద్ర తెలిపారు. వర్షాల సమయంలో జాగ్రత్తలను తీసుకోండి!. తడిసిన కరెంట్ స్తంభాలను ముట్టుకోవద్దు, విద్యుత్ లైన్‌కి తగులుతున్న చెట్లను ముట్టుకోవద్దు. చెట్లు షాక్ ఇస్తాయి.. విద్యుత్ లైన్‌కు చెట్టు కొమ్మలు తగిలితే, సంబంధిత అధికారికి కంప్లైంట్ ఇవ్వాలి. పార్కులలో గానీ, స్టేడియంలో గానీ విద్యుత్ స్తంభాలు ముట్టుకోవద్దు. ఇంట్లో ఉన్న స్విచ్ బోర్డులను తడి చేతులతో ముట్టుకోవద్దు. బయట ఉండే లైట్లు నీటిలో తడవకుండా చూసుకోవాలి. కరెంటుకు సంబంధించిన వస్తువులను తడి చేతులతో ముట్టుకోవద్దు. చిన్న పిల్లలు కరెంటు వస్తువుల దగ్గరకు రాకుండా చూసుకోవాలి. ఉతికిన బట్టలు ఇనుప తీగలపై ఉంచకూడదు.. గాలి, దుమారం, వర్షం వలన తెగిన విద్యుత్ వైర్లను ముట్టుకోవద్దు. ఇంట్లో ఉన్న వాటర్ హీటర్ స్విచ్ ఆఫ్ చేసినా, నీటిని ముట్టుకోవద్దు. ప్లగ్ తీసిన తర్వాతే నీళ్లు పెట్టిన వస్తువును ముట్టుకోవచ్చు. ఉరుములు, మెరుపులతో వర్షం పడేటప్పుడు "డిష్ " కనెక్షన్ తీసివేయాలి.. వర్షం పడుతున్నప్పుడు టీవీ, ఫ్రిడ్జ్, వాటర్ మోటర్స్, కంప్యూటర్‌ల యొక్క స్విచ్‌లు ఆఫ్ చెయ్యాలి. లేదంటే వైర్లు షార్ట్ సర్క్యూట్ అయ్యే అవకాశం ఉంటుంది. కరెంటు లైన్ కింద సెల్ ఫోన్ మాట్లాడకూడదు. ఇంట్లోకి వచ్చే సర్వీస్ వైర్ ఏమైనా డ్యామేజ్ అయితే, సంబంధిత అధికారి దృష్టికి తీసుకెళ్లాలి. ప్రతి కరెంటు వస్తువుకూ "ఎర్త్ " ఉండాలి. లేదంటే కరెంట్ షాక్ వస్తుంది.

## 'ఏకలవ్య' కష్టాలు! ఒకే గదిలో ఉన్న విద్యార్థులు

**15 ఎకరాల్లో అరకులోయ మోడల్**
**రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణం**
**ఏడాది క్రితం ప్రధానమంత్రి ప్రారంభం**
**అయినా నేటికీ అందుబాటులోకి రాని భవనాలు**
**ఎన్నో సమస్యలతో ఇబ్బంది పడుతున్న విద్యార్థులు**
**అదనపు బిల్లుల పేరుతో భవనాలు అప్పగించని కాంట్రాక్టర్**
**అధికారులకు తెలిసినా పట్టించుకోని వైనం**



**నమస్తే హైదరాబాద్ :** 'దేవుడు వరమిచ్చినా పూజారి వరమివ్వని' చందంగా తయారైంది అరకులోయ ఏకలవ్య గురుకుల పాఠశాలలో చదివే విద్యార్థుల పరిస్థితి. కేంద్రప్రభుత్వం గిరిజన ప్రాంతంలో విద్యాభివృద్ధికి పాడేరు డివిజన్‌లోని 11 మండలాలలకు 11 ఏకలవ్య గురుకుల పాఠశాలలను మంజూరు చేసింది. మొదటి విడతలో నాలుగు మండలాల్లోను.. రెండో దశలో ఏడు మండలాల్లో కేంద్ర ప్రభుత్వం వీటిని మంజూరు చేసింది. అరకులోయ మండలానికి మంజూరు చేసిన ఏకలవ్య మోడల్ గురుకుల పాఠశాలకు 15 ఎకరాల స్థలానికి బొండాం పంచాయతీ మజ్జివలసలో ప్రభుత్వం కేటాయించింది. భవనాల నిర్మాణానికి తొలి విడతలో రూ.20 కోట్లు, మలి విడతలో రూ.20 కోట్లు మంజూరయ్యాయి. దీంతో భవన నిర్మాణాలను ప్రారంభించారు. పనులు దాదాపు పూర్తి కావడంతో 2024 అక్టోబరు రెండో తేదీన ఇతర రాష్ట్రాల్లో ఏకలవ్య గురుకుల పాఠశాలలతో కలిపి అరకులోయ పాఠశాలను వర్చువల్‌గా ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రారంభించారు. అప్పటి నుంచి పాఠశాల నిర్వహణ నూతన భవనాల్లో జరగాల్సి ఉన్నప్పటికీ నేటి వరకు పాఠశాల భవనాలు అందుబాటులోకి రాలేదు. దీంతో విద్యార్థులు, అధ్యాపకులు ఎన్నో కష్టాలు పడుతున్నారు. మరో ముఖ్యమైన విషయం ఏమిటంటే.. ఈ ఏకలవ్య గురుకుల పాఠశాల భవనాలను ఉమ్మడి విశాఖ జిల్లాకు చెందిన బీజేపీ ఎమ్మెల్యే నిర్మించారు. పనులకు సంబంధించి అదనంగా బిల్లు రూ.2 కోట్లు రావల్సి ఉన్నందున పనులు పూర్తి చేయలేదు. ప్రారంభించిన భవనాన్ని అప్పగించకుండా జాప్యం చేస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. దీంతో విద్యార్థులు అరకులోయలో ఐటీడీఏకు చెందిన యూత్ ట్రైనింగ్ సెంటర్‌లో చాలీచాలని వసతుల నడుమ చదువులు కొనసాగిస్తున్నారు. ఈ విషయం గురుకుల కార్యదర్శికి, జిల్లా కలెక్టర్, ఐటీడీఏ పీవోలకు తెలిసినా వారు పట్టించుకోకపోవడంపై విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థి సంఘాల నేతలు మండిపడుతున్నారు. బిల్లు సమస్య ఉన్నప్పుడు అసంపూర్తి భవనాన్ని ప్రధానమంత్రితో ప్రారంభించేందుకు జిల్లా అధికారులు, ఇంజనీరింగ్ అధికారులు ఎలా గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారని వారు ప్రశ్నిస్తున్నారు. జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ తీసుకొని అరకులోయ ఏకలవ్య గురుకుల భవనాలు అందుబాటులోకి వచ్చేలా చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు.

విద్యార్థుల అవస్థలు

-ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూళ్లు కో ఎడ్యుకేషన్ ఉంటుంది.

- అరకులోయ యూత్ ట్రైనింగ్ సెంటర్‌లో అరకులోయ, అనంతగిరి, డుంబ్రిగుడ ఏకలవ్య మోడల్ పాఠశాలల బాలురు, క్రీడా పాఠశాల విద్యార్థులు ఉంటున్నారు.

- ఇక్కడ ఏకలవ్య పాఠశాలలకు చెందిన 450 మంది బాలురు, క్రీడా పాఠశాలకు చెందిన 180 మంది విద్యార్థులు ఉంటున్నారు. ఇక్కడ ఉన్న పది గదుల్లో చాలీచాలని వసతి, బోధన ఒకేచోట నిర్వహిస్తున్నారు.

- అరకులోయ, అనంతగిరి, డుంబ్రిగుడ ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్స్ బాలికలు యండపల్లివలస గురుకుల బాలికల ఆశ్రమోన్నత పాఠశాలలో ఉంటూ చదువుతున్నారు. బాలికలు ఒకచోట.. బాలురు మరోచోట ఉండడం వల్ల ఉపాధ్యాయులు బోధించేందుకు అవస్థలు పడుతున్నారు.

-విద్యార్థులకు అవసరమైన టాయ్‌లెట్స్, బాత్‌రూమ్‌లు లేవు.


-ఉపాధ్యాయులు, సిబ్బంది పూర్తి స్థాయిలో ఉన్నప్పటికీ గురుకులంలో వసతి లేకపోవడంతో అరకులోయలో అద్దె ఇళ్లల్లో ఉంటూ విధులు నిర్వహిస్తున్నారు.

## గిరిజన విద్యార్థుల సంక్షేమమే లక్ష్యం

**నమస్తే హైదరాబాద్ :** గిరిజన విద్యార్థుల సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి అన్నారు. కొత్తవలస గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో రూ..5.72 కోట్లతో చేపట్టనున్న అదనపు భవన నిర్మాణాలకు శుక్రవారం ఆమె శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. 'స్వచ్ఛభారత్‌లో భాగంగా రాష్ట్రంలోని గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలకు చెందిన వసతి గృహాల్లో 2,030 మరుగుదొడ్లను నిర్మిస్తున్నాం. రూ.185 కోట్లతో రాష్ట్రంలో 45 ఆశ్రమ పాఠశాలల్లో , జిల్లాలో ఆరు చోట్ల రూ.20 కోట్లతో అదనపు భవన నిర్మాణాలు చేపడతాం. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపడుతున్నాం. ఇప్పటికే బ్యాగులు, పుస్తకాలు, యూనిఫాంలు పంపిణీ చేశాం. అనారోగ్యంతో బాధపడుతున్న 65 మంది విద్యార్థులను విశాఖ కేజీహెచ్‌లో చేర్పించగా 64 మంది డిశ్చార్జి అయ్యారు. మిగిలిన ఒక్కరు సికిల్ సెల్ ఎనీమియాతో బాధపడుతుంటే ఆసుపత్రిలో ఉంచాం. ఉపాధ్యాయులు విద్యార్థుల ఆరోగ్యం, చదువుపై శ్రద్ధ చూపిస్తున్నారు.



## విద్యుత్తు పరికరాలు పట్ల అప్రమత్తంగా ఉండాలి! ఏఈ టి. మధుబాబు



**నమస్తే హైదరాబాద్ :** గత కొన్ని రోజుల నుండి వర్షాలు పడటం వల్ల విద్యుత్ శాఖ ప్రజలకు ఆంధ్రప్రదేశ్ విద్యుత్ శాఖ కొన్ని జాగ్రత్తలు సూచించింది. ప్రజల అప్రమత్తంగా ఉండాలని విద్యుత్ శాఖ ఏఇ తాటికొండ మధుబాబు తెలిపారు.

వర్షాల సమయంలో జాగ్రత్తలను తీసుకోండి!. తడిసిన కరెంట్ స్తంభాలను ముట్టుకోవద్దు, విద్యుత్ లైన్‌కి తగులుతున్న చెట్లను ముట్టుకోవద్దు. చెట్లు షాక్ ఇస్తాయి. విద్యుత్ లైన్‌కు చెట్టు కొమ్మలు తగిలితే, సంబంధిత అధికారికి కంప్లైంట్ ఇవ్వాలి. పార్కులలో గానీ, స్టేడియంలో గానీ విద్యుత్ స్తంభాలు ముట్టుకోవద్దు.

ఇంట్లో ఉన్న స్విచ్ బోర్డులను తడి చేతులతో ముట్టుకోవద్దు.

బయట ఉండే లైట్లు నీటిలో తడవకుండా చూసుకోవాలి.

కరెంటుకు సంబంధించిన వస్తువులను తడి చేతులతో ముట్టుకోవద్దు. చిన్న పిల్లలు కరెంటు వస్తువుల దగ్గరకు రాకుండా చూసుకోవాలి.

ఉతికిన బట్టలు ఇనుప తీగలపై ఉంచకూడదు.. గాలి, దుమారం, వర్షం వలన తెగిన విద్యుత్ వైర్లను ముట్టుకోవద్దు.

ఇంట్లో ఉన్న వాటర్ హీటర్ స్విచ్ ఆఫ్ చేసినా, నీటిని ముట్టుకోవద్దు. ప్లగ్ తీసిన తర్వాతే నీళ్లు పెట్టిన వస్తువును ముట్టుకోవచ్చు. ఉరుములు, మెరుపులతో వర్షం పడేటప్పుడు "డిష్ " కనెక్షన్ తీసివేయాలి.. వర్షం పడుతున్నప్పుడు టీవీ, ఫ్రిడ్జ్, వాటర్ మోటర్స్, కంప్యూటర్‌ల యొక్క స్విచ్‌లు ఆఫ్ చెయ్యాలి. లేదంటే వైర్లు షార్ట్ సర్క్యూట్ అయ్యే అవకాశం ఉంటుంది. కరెంటు లైన్ కింద సెల్ ఫోన్ మాట్లాడకూడదు. ఇంట్లోకి వచ్చే సర్వీస్ వైర్ ఏమైనా డ్యామేజ్ అయితే, సంబంధిత అధికారి దృష్టికి తీసుకెళ్లాలి. ప్రతి కరెంటు వస్తువుకూ "ఎర్త్ " ఉండాలి. లేదంటే కరెంట్ షాక్ వస్తుంది.




**నమస్తే హైదరాబాద్ :** అనంతపురం జిల్లా, రాప్తాడు మండలం కక్కలపల్లి గ్రామం నుండి తప్పిపోయి వచ్చిన బాలుడు పేట. కుమార్ తండ్రి రామకృష్ణ, వయసు 15 సంవత్సరాలు అను అబ్బాయి తేదీ. 24 10 2025న ఉదయం 3 గంటల సమయంలో మార్కాపూర్ టౌన్ లోని ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఆటో డ్రైవర్ రజాక్ తీసుకొని వచ్చి స్టేషన్ దగ్గర అప్పగించగా, కుమార్ తల్లి గారైన పేట.లక్ష్మీదేవి ఈరోజు అనగా తేదీ 24 10 2025న సాయంత్రం 6 గంటలకు రాగా, లక్ష్మీదేవి రెండవ కుమారుడు కుమార్ నీ ఆమెకి అప్పగించడమైనది....

## చందాలతో వీరవరానికి రోడ్డు ఎక్స్‌కవేటర్‌తో రహదారి నిర్మించుకుంటున్న ఆదివాసీలు

**నమస్తే హైదరాబాద్ :** మండలంలోని జీకేవీధి పంచాయతీ వీరవరం గ్రామానికి చెందిన ఆదివాసీలు చందాలు వేసుకుని ఎక్స్‌కవేటర్ సాయంతో గ్రావెల్ రోడ్డును వేసుకున్నారు. గ్రామంలో 35 కుటుంబాలు నివాసం ఉంటున్నాయి. గ్రామానికి రహదారి సదుపాయం లేదు. తాజాగా కూటమి ప్రభుత్వం పీఎం జన్‌మన్ పథకం ద్వారా పక్కా గృహాలను మంజూరు చేసింది. గృహాల నిర్మాణ సామగ్రిని తరలించుకునేందుకు ఆదివాసీలు అవస్థలు పడుతున్నారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో పలు మార్లు అధికారులు, పాలకులకు రహదారి సదుపాయం కల్పించాలని అందజేసిన దరఖాస్తులు బుట్టదాఖలయ్యాయి. దీంతో ఒక్కొక్క గిరిజన కుటుంబం రూ.రెండు వేలు చొప్పున చందాలు వేసుకుని శుక్రవారం ఎక్స్‌కవేటర్‌తో రహదారిని నిర్మించుకున్నారు. ప్రభుత్వం గ్రామానికి తారు రోడ్డు నిర్మించాలని స్థానిక గిరిజనులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి-కంభం సబ్ ఇన్స్పెక్టర్





**నమస్తే హైదరాబాద్ :** తుఫాను ప్రభావంతో నల్లమలలో కురుస్తున్న భారీ వర్షానికి కంభం మండలంలోని. రావిపాడు ఎర్రబాలెం బ్రిడ్జి మీదుగా నాలుగు అడుగులు పైన ప్రవహిస్తున్న గుండ్ల కమ్మ వాగు ఈ వరద నీరు మొత్తం చెరువుకు చేరుకుంటున్నాయి. అయితే గుండ్లకమ్మ బ్రిడ్జి దగ్గర పోలీసులు బందోబస్తు నిర్వహించారు. ప్రజలు ఎవరు కూడా బ్రిడ్జి దాటి రాకుండా అధికారులు హెచ్చరికలు జారీ చేశారు.

ప్రజలు ద్విచక్ర వాహనదారులు పోలీసులకు సహకరించాలని కోరారు. జిల్లాలో భారీ వర్షాలు పడుతున్న దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండి ఎవరే కానీ ఇంట్లో నుంచి బయటకు రావద్దని అత్యవసరమైతేనే బయటకు వచ్చి మీ పనులు ముగించుకొని త్వరగా ఇళ్లకు వెళ్లాలని అధికారులు కోరుచున్నారు. గుండాలు చెక్ డ్యామ్ లు వాగుల దగ్గర తగు జాగ్రత్తలు తీసుకొవాలని ప్రజలకు కంభం సబ్ ఇన్స్పెక్టర్ బి నరసింహారావు. తెలియజేశారు.....

# పాడి పరిశ్రమ అభివృద్ధికి కృషి చేస్తున్నాం..!

**- సామాజిక పశువుల చావిడి (కమ్యూనిటీ క్యాటిల్ షెల్టర్) ల సక్రమ నిర్వహణకు ఆదేశం**

**- పాడి రైతులను నిర్వహణలో భాగస్వామ్యుల్ని చెయ్యాలి..**

**జగ్గయ్యపేట, పెనుగంచిప్రోలు మండలాల్లో ని గోకులాల పరిశీలన చేసిన ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ..**





**నమస్తే హైదరాబాద్ :** 2018-19 సంవత్సరంలో మెగా గోకులాల పేరిట నిర్మాణం చేపట్టిన సామాజిక పశువుల చావిడి (కమ్యూనిటీ క్యాటిల్ షెల్టర్) లను సక్రమంగా నిర్వహించాలని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ అధికారులను ఆదేశించారు. శుక్రవారం జగ్గయ్యపేట మండలం బండిపాలెం, పెనుగంచిప్రోలు మండలం సుబ్బాయి గూడెంలలోని సామాజిక పశువుల చావిడి (కమ్యూనిటీ క్యాటిల్ షెల్టర్) లను జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్యతో కలసి కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ మాట్లాడుతూ.... జిల్లాలో ఏడు సామాజిక పశువుల చావిడుల నిర్మాణాన్ని గతంలో చేపట్టారని, అవి వివిధ స్థాయిల్లో ఉన్నాయని చెప్పారు. నాడు మెగా గోకులం పేరిట ఒక్కోదాని నిర్మాణానికి ఇరవై ఒక్క లక్షల రూపాయలతో ప్రతిపాదనలు పంపారని చెప్పారు. ఒక్కో షెల్టర్లో 20 పశువులకు ఆశ్రయం కల్పించాలన్నది లక్ష్యమని తెలిపారు. వసతిలేని పాడి రైతులకు ప్రయోజనం కలిగించాలన్న ఉద్దేశ్యంతో వీటి నిర్మాణం చేపట్టినట్లు చెప్పారు. వీటిని సక్రమంగా నిర్వహించడానికి చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. పాడి రైతులను ఈ షెల్టర్ల నిర్వహణలో భాగస్వాములు చేయాలని చెప్పారు. పాడి రైతులందరినీ ఒక బృందంగా ఏర్పాటు చేసి నిర్వహణ బాధ్యతలను ఆ బృందానికి అప్పగించాలన్నారు. వీటిని పశు వసతి కేంద్రం (కాటిల్ హాస్టల్)గా అభివృద్ధి చేసి వసతి తో పాటు పశువులకు అవసరమైన మేత, దాణా కూడా సమకూర్చాలని చెప్పారు.వ్యవసాయంతో పాటు పాడి కూడా ఉండాలని, అప్పుడే రైతు ఆదాయం పెరుగుతుందని తెలిపారు. ఆ ఉద్దేశంతోనే సామాజిక పశువుల చావిడి లను ప్రభుత్వం ఏర్పాటు చేస్తోందని అన్నారు.జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య మాట్లాడుతూ గండ్రాయిలో సామాజిక పశువుల చావిడి (కమ్యూనిటీ క్యాటిల్ షెల్టర్) నిర్మాణానికి ప్రతిపాదనలు పంపాలని కోరారు. డొంక రోడ్లు లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారని కలెక్టర్ దృష్టికి తీసుకురాగా డొంక రోడ్లను వేయిస్తామని కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ చెప్పారు.సుబ్బాయి గూడెంలో చెత్త నుండి సంపద తయారీ కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. దీనిని సక్రమంగా నిర్వహించాలని, సామాజిక పశువుల చావిడి నుంచి వచ్చే పశువ్యర్థాలతో వర్మీ కంపోస్ట్ తయారుచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నందిగామ ఆర్డీవో కె.బాలకృష్ణ, డ్వామా పీడీ రాము, జగ్గయ్యపేట ఎంపీడీవో జి. నితిన్, పెనుగంచిప్రోలు ఎంపీడీవో శ్రీను, ఏపీడి లక్ష్మీ కుమారి, పశువర్ధక శాఖ డిడి, ఏడీలు, పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# జాతీయస్థాయి పసిడి వెళ్లి పథకాలు సాధించిన వరదా భీమేశ్వరరావు

**భీమేశ్వరరావును సత్కరించిన కాగిత**



**నమస్తే హైదరాబాద్ :** జాతీయ స్థాయిలో పసిడి,వెండి పతకాలను సాధించిన పెడన పట్టణ వాసి వరదా భీమేశ్వరావు ను సత్కరించిన ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ ఇటీవల బెంగళూరులో జరిగిన కర్ణాటక పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన నేషనల్ ఛాంపియన్ షిప్ పోటీలలో పెడన పట్టణానికి చెందిన వరదా భీమేశ్వరావు మూడు గోల్డ్ మెడల్స్ ఒక సిల్వర్ మెడల్ గెలుచుకున్నారు. ఈ నేపథ్యంలో పట్టణానికి విచ్చేసిన భీమేశ్వరావు ను ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ ప్రత్యేకంగా అభిందించి సత్కరించారు. జాతీయ స్థాయిలో జరిగిన పోటీలలో 65 సంవత్సరాల వయస్సులో కూడా భీమేశ్వరావు గోల్డ్,వెండి పతకాలను సాధించడం రాష్ట్రానికి ముఖ్యంగా పెడన పెడన పట్టణానికి గర్వకారణంగా ఉందని ఎమ్మెల్యే అన్నారు

ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు యక్కల శ్యామలయ్య, కమ్మగంటి వెంకటేశ్వరరావు,తమ్మా భీమయ్య, బట్ట శంకరరావు ఖలీల్ భాషా తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కళాంజలి స్కూల్ నూతన భవన ప్రారంభోత్సవం.











**నమస్తే హైదరాబాద్ :** స్థానిక మఠం వీధి, పెడన, కళాంజలి యు.పి స్కూల్ కు నూతన భవన ప్రారంభోత్సవం, పెడన శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ చేతులమీదుగా ఘనంగా జరిగినది. ఈ కార్యక్రమంలో కాగిత కృష్ణ ప్రసాద్ తో పాటు, పెడన ఎం.ఈ.ఓ- 1 సలోమి , పెడన టిడిపి అధ్యక్షులు యక్కల శ్యామలయ్య , టిడిపి సీనియర్ నాయకులు హన్ను 12వ వార్డు కౌన్సిలర్ శివ పావని , అప్స కృష్ణా జిల్లా అధ్యక్షులు గౌరీ ప్రసాద్ మరియు కార్యదర్శి అజ్మతుల్లా ఖాన్ పాల్గొనగా, కళాంజలి ప్రిన్సిపల్ కె.దిలీప్ కుమార్ ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు ఆటపాటలు ఇతర అంశాలలో కూడా అభిరుచి కలిగి ఉండాలని అన్నారు. జీవితంలో ఉన్నత స్థాయికి విద్యార్థులు ఎదగాలంటే లక్ష్యాలని ఏర్పరచుకోవాలి అన్నారు. అలాగే 24 సంవత్సరాలుగా విద్యారంగంలో విశేష కృషి చేస్తున్న కే. దిలీప్ కుమార్, ప్రసన్న లక్ష్మీ లను అభినందించారు. ఎంఈఓ సలోమి మాట్లాడుతూ విద్యార్థులు వారి తల్లిదండ్రుల ఆశలు ఆశయాలకు అనుగుణంగా విద్య నేర్చుకోవడం పట్ల ఎక్కువ ఆసక్తి చూపించాలని అన్నారు. జిల్లాస్థాయి డ్రాయ

# మెట్ల పార్వతి కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకున్న మేమున్న సేవా సంస్థ



**నమస్తే హైదరాబాద్ :** కృష్ణాజిల్లా పెడన పట్టణం 17వ వార్డు లో గల కొసనం వారి వీధి నివసితురాలు చేనేత కార్మికురాలు మెట్ల పార్వతి 70 సం.. భర్త ఇటీవల మృతి చెందగా,కొడుకు అనారోగ్య రీత్యా మంచానికే పరిమితం కాగా,ప్రస్తుతం గత రెండు రోజులుగా అకాల వర్షం,రోజు గడవని కడు పేదరికం ,కుటుంబ పెద్దగా,తల్లి బాధ్యత తీసుకుని బిడ్డ ఆకలి అంటున్నారు అని గొడుగు చేత బట్టి సంస్థను ఆశ్రయించగా,ఈ వయస్సులో ఆమె కుటుంబ బాధ్యత మోయడం అంటే హృదయ విషాధకరం....

ఆమె కుటుంబానికి అండగా మేమున్నాం సేవా సంస్థ తరపున ఫౌండర్ అండ్ ఛైర్మన్ శ్రీనివాస్ వీణం అత్యవసర సేవలలో భాగంగా 20 కేజీల బియ్యం రెండు నెలలకు సరిపడా పచారీ సరుకులు కూరగాయలు 1000 /- నగదు ఆమెకు వారి నివాస గృహం వద్ద అందించి మనో ధైర్యం కల్పించడం జరిగింది...

ఇంతటి కడు పేదరికం అనుభవిస్తున్న వారి పరిస్థితికి సంస్థ సబ్యులు స్పందించి ఆమె కుటుంబానికి అండగా బాసటగా నిలబడటం సంతోషదాయకం అని స్థానికులు కొనియాడటం విశేషం ఈ కార్యక్రమానికి సంస్థ ఛైర్మన్ శ్రీనివాస్ వీణం, కోశాధికారి సింగరాజు ప్రకాష్, 17 వ వార్డు టీడీపీ ఇన్చార్జి కలీల్ భాష

# కర్నూల్ బస్సు ప్రమాదం కలచివేసింది..

**నమస్తే హైదరాబాద్ :** కర్నూల్ జిల్లా చిన్నటేకూరు వద్ద జరిగిన బస్సు ప్రమాదం తనను తీవ్రంగా కలచివేసిందని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటనలో బస్సులోనే చాలామంది ప్రయాణికులు సజీవదహనం అవ్వడం అత్యంత దురదృష్టకరమని విచారం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సంతాపం తెలియజేశారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నట్లు పేర్కొన్నారు.ఈ ప్రమాదంలో గాయపడిన వారికి మెరుగైన చికిత్స అందించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ప్రభుత్వం తరఫున సూచించడం జరిగిందన్నారు. భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు జరగకుండా అన్ని రకాలుగా భద్రతా ప్రమాణాలు ఉండేలా చర్యలు చేపట్టాలని రవాణా శాఖకు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ విజ్ఞప్తి చేశారు.ప్రమాదంలో మరణించిన కుటుంబాలకు అన్ని విధాలా ప్రభుత్వం అండగా ఉంటుందని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ హామీ ఇచ్చారు. క్షతగాత్రులకు తక్షణ వైద్య సహాయం అందించాలని ఉన్నతాధికారులకు ఆదేశించారు. ఎప్పటికప్పుడు అధికారులతో మాట్లాడి ఘటన వివరాలు తెలుసుకుంటున్నట్లు పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. హైదరాబాద్ నుంచి బెంగళూరు వెళ్తున్న కావేరి ట్రావెల్స్ బస్సు ఇవాళ(శుక్రవారం) తెల్లవారుజామున అగ్ని ప్రమాదానికి గురైంది. ఓ బైక్‌ను బస్సు ఢీకొట్టడంతో బస్సులో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి.

అవి అంతకంతకూ పెరిగి బస్సు మొత్తం వ్యాపించాయి. ఈ ప్రమాదంలో బస్సులోనే




పలువురు ప్రయాణికులు సజీవదహనం అయ్యారు. మరికొందరు మంటలను చూసిన వెంటనే అద్దాలను పగులగొట్టి బయటకు దూకి ప్రాణాలను దక్కించుకున్నారు. బైకు బస్సు కిందకు వెళ్లి డీజిల్ ట్యాంక్‌ను ఢీకొట్టడంతో మంటలు చెలరేగినట్లు సమాచారం. ఈ ఘటనలో బస్సు పూర్తిగా దగ్ధమైంది.

# ప్రమాదాలు.. ప్రయాణికుల భద్రతను ప్రశ్నార్థకం చేస్తున్నాయి..

**నమస్తే హైదరాబాద్ :** కర్నూలు బస్సు ప్రమాద ఘటనపై లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. తరచూ జరుగుతున్న ప్రమాదాలు ప్రయాణికుల భద్రతను ప్రశ్నార్థకం చేస్తున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. రవాణా శాఖలో ప్రయాణికుల భద్రతే ముఖ్యం కావాలని సూచించారు. వాహనాలను తగిన విధంగా మెయింటైన్ చేయాలని చెప్పారు. ప్రమాదాలకు బాధ్యులెవరో వారిని జవాబుదారి చేయాలని రాహుల్ గాంధీ చెప్పారు.హైదరాబాద్ నుంచి బెంగళూరు వెళ్తున్న కావేరి ట్రావెల్స్ బస్సు ఇవాళ(శుక్రవారం) తెల్లవారుజామున అగ్ని ప్రమాదానికి గురైంది. ఓ బైక్‌ను బస్సు ఢీకొట్టడంతో బస్సులో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. అవి అంతకంతకూ పెరిగి బస్సు మొత్తం వ్యాపించాయి. ఈ ప్రమాదంలో బస్సులోనే పలువురు ప్రయాణికులు సజీవదహనం అయ్యారు. మరికొందరు మంటలను చూసిన వెంటనే అద్దాలను పగులగొట్టి బయటకు దూకి ప్రాణాలను దక్కించుకున్నారు. బైకు బస్సు కిందకు వెళ్లి డీజిల్ ట్యాంక్‌ను ఢీకొట్టడంతో మంటలు చెలరేగినట్లు సమాచారం. ఈ ఘటనలో బస్సు పూర్తిగా దగ్ధమైంది. ఈ ప్రమాదానికి సంబంధించి అధికారులు దర్యాప్తు కొనసాగుతోంది.

# ధాన్యం కొనుగోలుకు రంగం సిద్ధం కోతకు సిద్ధంగా ఉన్న వరి పంట


**నమస్తే హైదరాబాద్ :** జిల్లాలో ఖరీఫ్ ధాన్యం కొనుగోలుకు రంగం సిద్ధమైంది. వచ్చేనెల పదో తేదీ నుంచి ప్రక్రియ చేపట్టేందుకు అధికార యంత్రాంగం సన్నద్ధమవుతుంది. ఈ మేరకు 281 ఆర్ఎస్కేల(రైతు సేవా కేంద్రాలు) పరిధిలో మొత్తంగా 180 కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. కాగా రైతులు ముందస్తుగా ధాన్యం విక్రయించినా కొనుగోలు చేయనున్నారు. అయితే అధికారికంగా నవంబరు 10 నుంచి కేంద్రాలను ప్రారంభించనున్నారు.

ఇదీ పరిస్థితి..- ఈ ఏడాది జిల్లాలో 2.57 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయాలని అధికారులు నిర్ణయించారు. ఈ మేరకు ఏర్పాట్లు చేస్తున్నారు. గత ఏడాది 2.24 లక్షల మెట్రిక్ టన్నులను కొనుగోలు చేసి.. గంటల వ్యవధిలోనే రైతుల ఖాతాలకు నగదు జమ చేశారు. కూటమి ప్రభుత్వం తీసుకున్న ఈ చర్యలతో అన్నదాతలు ఎంతో సంబరపడ్డారు. వాస్తవంగా వారు గత వైసీపీ ప్రభుత్వ కాలంలో ధాన్యం కొనుగోలుకు అష్టకష్టాలు పడేవారు. సకాలంలో నగదు జమ అయ్యేది కాదు. దీంతో అత్యధిక రైతులు ఇతర జిల్లాల మిల్లర్లకు ధాన్యం విక్రయించుకునేవారు. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వారి ఇక్కట్లు తొలగిపోయాయి. సర్కారు ఆదేశాలతో గత ఏడాది జిల్లాలో రికార్డు స్థాయిలో ధాన్యం సేకరించగా.. ఈ సంవత్సరం 2.57 లక్షల మెట్రిక్ టన్నులు కొనుగోలు చేయాలని అధికారులు లక్ష్యంగా పెట్టుకున్నారు. అదేవిధంగా ధాన్యం విక్రయించే రైతుల ఖాతాల్లో సకాలంలో నగదు జమయ్యేలా ఏర్పాట్లు చేస్తున్నారు.




- జిల్లాలో 100 కిలోల ఏ-గ్రేడ్ రకం ధాన్యం మద్దతు ధర రూ.2,381, సాధారణ రకం రూ. 2,369గా ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నెల 27 నుంచి దీనిపై రైతులకు అవగాహన కల్పించ నున్నారు. జిల్లాలోని 281 రైతు సేవా కేంద్రాల్లో ఈ కార్యక్రమం నిర్వహించనున్నారు.

# సినిమా



## రెండోసారి తల్లికాబోతున్న టాలీవుడ్ నటి..

దీపావళి పండగను పురస్కరించుకుని టాలీవుడ్ ప్రముఖ నటి గుడ్ న్యూస్ చెప్పింది. తాను రెండోసారి తల్లికాబోతున్నట్లు సోషల్ మీడియా వేదికగా ప్రకటించింది. ఈ మేరకు బేబీ బంప్ తో ఉన్న ఫొటోలను ఇన్ స్టా గ్రామ్ లో షేర్ చేసింది. దీంతో కొద్ది క్షణాల్లోనే ఈ ఫొటోలు వైరల్ గా మారాయి. పలువురు సినీ, బుల్లితెర ప్రముఖులు, సి నీ అభిమానులు, నెటిజన్లు ఈ నటికి అభినందనలు, శుభాకాంక్షలు తెలుపుతున్నారు. మరి ఇంతకీ పై ఫొటోలో ఉన్నదెవరో గుర్తు పట్టారా? 2002లో తేజ తెరకెక్కిన ప్రేమకథా చిత్రం జయం. ఇందులో నితిన్, సదా హీరో, హీరోయిన్లుగా నటించారు. ఇద్దరికి మొదటి సినిమానే అయినా అద్భుతంగా నటించారు. మూవీ కూడా బ్లాక్ బస్టర్ గా నిలిచింది. ఇదే జయం సినిమాలో చాలా మంది ఆర్టిస్టులు నటించారు. గోపీచంద్ విలన్ గా ఆకట్టుకున్నాడు. శివకృష్ణ, ప్రసాద్ బాబు, ధర్మవరపు సుబ్రమణ్యం, సుమన్ శెట్టి, రాళ్ల పల్లి, దువ్వాసి మోహన్ ఇలా చాలామంది నటులు కనిపించారు. అలాగే హీరోయిన్ సదా చెల్లెలిగా ఒక ఛైల్డ్ ఆర్టిస్ట్ కూడా అద్భుతంగా నటించింది. సినిమాలో తన నటనకు కూడా మంచి మార్కులు పడ్డాయి. ఆ ఛైల్డ్ ఆర్టిస్ట్ మరెవరో కాదు సీరియల్, సినిమాల్లో నటిగా గుర్తింపు తెచ్చుకున్న జయలక్ష్మి కూతురే. తన పేరు యామిని శ్వేత.జయం' సినిమాలో నటించడాని కంటే ముందు చాలా సీరియల్స్‌లో నటించింది యామిని. ఈ క్రేజ్ తోనే జయం సినిమాకు ఎంపికైంది. తన నటనకు ఏకంగా నంది అవార్డు కూడా అందుకుంది. అయితే దీని తర్వాత పెద్దగా సినిమాల్లో కనిపించలేదీ అందాల తార. ఉత్సాహం, అనగనగా ఓ కుర్రాడు తదితర సినిమాలు చేసిన తర్వాత పూర్తిగా చదువుపై దృష్టి సారించింది. విదేశాల్లో మాస్టర్స్ పూర్తి చేసి అక్కడే ఉద్యోగం చేసింది. ఆ తర్వాత పెళ్లి చేసుకుని విదేశాల్లోనే సెటిలైపోయింది. కొన్నేళ్ల క్రితం ఈ దంపతులకు ఒక కూతురు ఉంది. ఇప్పుడు మరోసారి గర్భం ధరించినట్లు శుభవార్త చెప్పింది.దీపావళి సందర్భంగా ఇన్ స్టా గ్రామ్ లో ఓ పోస్ట్ పెట్టిన యామినీ.. తన ఫ్యామిలీ ఫొటోలను షేర్ చేసుకుంది.ముగ్గురు





## ఏ టైంలో జామ పండ్లు తింటే సులువుగా బరువు తగ్గొచ్చో తెలుసా?

చౌకగా, అత్యంత సులభంగా లభించే పోషకమైన పండ్లలో జామ మొదటి వరుసలో ఉంటుంది. ఈ పండులో విటమిన్ సి,ఫైబర్ పుష్కలంగా ఉండటమే కాకుండా, ఇది యాంటీఆక్సిడెంట్లకు 'పవర్‌హౌస్' కూడా. జామను తీసుకోవడం వల్ల ఎన్నో ఆరోగ్య సమస్యల నుంచి బయటపడొచ్చని ఆరోగ్య నిపుణులు అంటున్నారు. జామకాయలో విటమిన్ సి, విటమిన్ ఎ, లైకోపీన్, పొటాషియం, ఫైబర్ వంటి అనేక ఖనిజాలు అధికంగా ఉంటాయి. ఈ మూలకాలు వివిధ ముఖ్యమైన శరీర విధులు సజావుగా సాగడానికి సహాయపడతాయి. కానీ ఈ పండు పూర్తి ప్రయోజనాలు పొందాలంటే ఏ టైంలో తింటున్నారనేది కూడా చాలా ముఖ్యం.ఉదయం బ్రేక్‌ఫాస్ట్ తర్వాత లేదా మధ్యాహ్నం భోజనం ముందు

ఉదయం భారీ అల్పాహారం తర్వాత లేదా ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12 గంటల మధ్య జామపండు తినడం చాలా మంచిది. ఈ సమయంలో జామపండు తినడం వల్ల శరీరంలో శక్తి ఉత్పత్తి అవుతుంది. జామపండులోని ఫైబర్, సహజ చక్కెరలు రోజంతా మీకు శక్తినిస్తాయి. దీనితో పాటు జీర్ణ ప్రక్రియ మెరుగుపడుతుంది. ఇది కడుపుని శుభ్రంగా ఉంచడానికి సహాయపడుతుంది. జీర్ణక్రియను పెంచడంలో కూడా పాత్ర పోషిస్తుంది.

భోజనానికి ముందు లేదా తర్వాత

జామపండులో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇది ఎక్కువసేపు కడుపు నిండుగా ఉంచడానికి సహాయపడుతుంది. భోజనానికి ముందు జామపండు తినడం వల్ల అతిగా తినడం నివారించవచ్చు. బరువు నియంత్రణలో కూడా చాలా సహాయపడుతుంది.

మధుమేహ వ్యాధిగ్రస్తులకు మధ్యాహ్నం చిరుతిండిగా

మధుమేహ వ్యాధిగ్రస్తులు మధ్యాహ్నం ఓ జామపండు తినాలని నిపుణులు సిఫార్సు చేస్తున్నారు. ఇందులో ఫైబర్ కంటెంట్ ఉండటం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది.

తొక్కతో కలిపి నమిలి తినాలి

జామ తొక్క, గింజలలో అత్యధిక యాంటీఆక్సిడెంట్లు, ఫైబర్ ఉంటాయి. కాబట్టి దానిని బాగా కడిగి తొక్కతో కలిపి నమలి తినాలి. ఇది మంచి దంతాలు, చిగుళ్ల ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి కూడా సహాయపడుతుంది.

రోజుకి ఒక జామ పండు చాలు

రోజూ ఒక మీడియం సైజు జామపండు తింటే సరిపోతుంది. ఎక్కువ జామపండు తినడం వల్ల ఒకేసారి చాలా ఫైబర్ శరీరంలోకి చేరి, కడుపులో అసౌకర్యం లేదా గ్యాస్ ఏర్పడవచ్చు.

చక్కెర జోడించడం వద్దు

జామ సహజంగానే తియ్యగా ఉంటుంది. దీన్ని జ్యూస్ చేసేటప్పుడు లేదా మరేదైనా విధంగా తినేటప్పుడు పొరపాటున కూడా దీనికి చక్కెరను జోడించవద్దు. ఇది పండు సహజ లక్షణాలను తగ్గిస్తుంది. కేలరీల కంటెంట్‌ను పెంచుతుంది.

సలాడ్ లేదా పెరుగుతో రుచిగా

జామపండును చిన్న ముక్కలుగా కోసి, ఫ్రూట్ సలాడ్ లేదా పెరుగుతో కలిపి తినడం వల్ల దాని పోషక విలువలు మరింత పెరుగుతాయి.



## ఈ నూనెను గుర్తుపట్టారా?

నేటి జీవన శైలి కారణంగా చాలా మందికి విపరీతంగా జుట్టు ఊడిపోతుంది. ఇందుకోసం రకరకాల ప్రయత్నాలు చేస్తుంటారు. మరికొందరు ఖరీదైన ట్రీట్‌మెంట్లు కూడా తీసుకుంటూ ఉంటారు. కానీ జుట్టు సమస్యలను పరిష్కరించడానికి కొన్ని ఇంటి నివారణ చిట్కాలను అనుసరించవచ్చు. వివిధ అధ్యయనాల ప్రకారం జుట్టు సంరక్షణలో రోజ్మేరీ ఆయిల్ అద్భుతంగా పనిచేస్తుందని నిరూపించాయి. రోజ్మేరీ నూనె ఎసెన్షియల్ నూనె కాబట్టి, దానిని నేరుగా జుట్టుకు రాయకూడదు. దీనిని ఎల్లప్పుడూ 'క్యారియర్ ఆయిల్' లేదా సాధారణ నూనెతో కలిపి వాడాలి. ఇందుకోసం ముందుగా ఈ మిశ్రమాన్ని తయారు చేసుకోవాలి. ఈ మిశ్రమాన్ని తయారు చేయడానికి మీకు కావల్సిన పదార్థాలు ఏవంటే.. కొబ్బరి నూనె లేదా జోజోబా నూనె లేదా ఆలివ్ నూనె వంటి ఏదైనా ఓ రకం నూనె ఒక టీస్పూన్ తీసుకోవాలి. దానితో 2 నుంచి 5 చుక్కల రోజ్మేరీ నూనెను వేసి బాగా కలుపుకోవాలి.ఈ మిశ్రమాన్ని నేరుగా తలపై సున్నితంగా మసాజ్ చేయాలి. రక్త ప్రసరణ పెంచడానికి చేతివేళ్లతో వృత్తాకార కదలికలలో 5-10 నిమిషాలు మసాజ్ చేయాలి. ఈ నూనెను జుట్టుకు పట్టించి కనీసం 30 నిమిషాల నుంచి 1 గంట వరకు ఉంచుకోవాలి. ఉత్తమ ఫలితాల కోసం చాలా మంది దీనిని రాత్రిపూట అప్లై చేసి మరుసటి రోజు షాంపూతో తలస్నానం చేస్తుంటారు.

మీకు కావాలంటే షాంపూతో పాటు రోజ్మేరీ నూనెను కూడా తలకు అప్లై చేసుకోవచ్చు. ఇందు కోసం రోజువారీ షాంపూ లేదా కండిషనర్ బాటిల్‌లో రోజ్మేరీ నూనెను కలపకూడదు. బదులుగా షాంపూ చేసేటప్పుడు అరచేతిలో అవసరమైన మొత్తంలో షాంపూ తీసుకొని అందులో 2 నుంచి 3 చుక్కల రోజ్మేరీ ఎసెన్షియల్ ఆయిల్ కలిపి తలకు అప్లై చేసుకోవాలి. షాంపూ చేసేటప్పుడు సున్నితంగా మసాజ్ చేసి, ఆపై నీటితో శుభ్రం చేసుకుంటే సరిపోతుంది. ఈ నూనె జుట్టు జిడ్డుగా అనిపించకుండా చేస్తుంది.

## సిడ్నీలో కింగ్ హ్యాట్రిక్ కొడతాడా.. అలా చేస్తే కోహ్లీ పేరు మీద భారీ చెత్త రికార్డు


భారత్, ఆస్ట్రేలియా మధ్య వన్డే సిరీస్ ఉత్కంఠభరితంగా సాగుతోంది. ఈ సిరీస్‌లో చివరి వన్డే మ్యాచ్ కోసం టీమిండియా సిడ్నీ చేరుకుంది. ఈ మ్యాచ్‌లో అందరి దృష్టి మరోసారి టీమిండియా స్టార్ బ్యాట్స్‌మెన్ విరాట్ కోహ్లీ పైనే ఉంది. ఎందుకంటే, గత రెండు వన్డేల్లో కోహ్లీ పరుగుల ఖాతా తెరవకుండానే డకౌట్ అయ్యాడు. ఒకవేళ సిడ్నీలో జరిగే మూడవ వన్డేలో కూడా విరాట్ సున్నా పరుగులకే ఔటైతే, అనవసర రికార్డును తన పేరు మీద లిఖించుకునే ప్రమాదం ఉంది.భారత్-ఆస్ట్రేలియా సిరీస్‌లో విరాట్ కోహ్లీ ఇప్పటి వరకు ఖాతా తెరవలేకపోయాడు. పెర్త్, ఆడిలైడ్ వన్డేలలో అతను సున్నా పరుగులకే ఔటయ్యాడు. ఒకవేళ విరాట్ కోహ్లీ సిడ్నీలో కూడా సున్నా పరుగులకే ఔటైతే, వన్డే క్రికెట్ చరిత్రలో వరుసగా మూడు సార్లు సున్నా పరుగులకే ఔటైన ఆరో భారత బ్యాట్స్‌మెన్‌గా నిలవనున్నాడు. ఈ జాబితాలో ఇప్పటికే సచిన్ టెండూల్కర్, సూర్యకుమార్ యాదవ్, అనిల్ కుంబ్లే, జహీర్ ఖాన్, ఇషాంత్ శర్మ వంటి దిగ్గజాలు ఉన్నారు. వన్డే క్రికెట్ చరిత్రలో ఏ భారత ఆటగాడు కూడా ఒకే సిరీస్‌లో వరుసగా మూడు సార్లు డకౌట్లు అయిన దాఖలాలు లేవు.ఒకవేళ సిడ్నీలో విరాట్ కోహ్లీ సున్నా పరుగులకే ఔటైతే, ఒకే వన్డే సిరీస్‌లో వరుసగా మూడు డకౌట్లు సాధించిన తొలి భారత ఆటగాడిగా చెత్త రికార్డును తన పేరిట లిఖించుకుంటాడు. విరాట్ కోహ్లీ సిడ్నీ క్రికెట్ గ్రౌండ్‌లో మునుపటి ప్రదర్శన కూడా అంతగా బాగోలేదు. ఇది కోహ్లీ అభిమానులకు కాస్త ఆందోళన కలిగిస్తోంది. కోహ్లీ సిడ్నీలో ఆడిన 7 వన్డే మ్యాచ్‌లలో కేవలం 146 పరుగులు మాత్రమే చేశాడు. అతని సగటు 25 కంటే తక్కువగా ఉంది. ఈ పేలవమైన గణాంకాలు మూడో వన్డేపై ఒత్తిడిని పెంచుతున్నాయి. గత రెండు మ్యాచ్‌లలో కోహ్లీ రెండు వేర్వేరు బంతులకు ఔటయ్యాడు. బయటకు వెళ్తున్న బంతికి, అలాగే లోపలికి వస్తున్న బంతిని కూడా అర్థం చేసుకోలేక వికెట్ కోల్పోయాడు. వన్డే క్రికెట్‌లో వరుసగా మూడు మ్యాచ్‌ల్లో సున్నా పరుగులకు ఔటైన ఆటగాళ్ల జాబితాలో పలువురు దిగ్గజాల పేర్లు ఉన్నాయి. సచిన్ టెండూల్కర్ (భారత్), రికీ పాంటింగ్ (ఆస్ట్రేలియా), టామ్ లాథమ్ (న్యూజిలాండ్), లాన్స్ క్లూజ్నర్ (దక్షిణాఫ్రికా), సూర్యకుమార్ యాదవ్ (భారత్), షోయబ్ మాలిక్ (పాకిస్థాన్) వంటి గొప్ప ఆటగాళ్లు కూడా ఈ డకౌట్ హ్యాట్రిక్‌ను నమోదు చేశారు.



## నీ బెదిరింపులు నా దగ్గర కాదు.. లీగల్ నోటీస్ చింపి నఖ్వీ మొఖాన కొట్టిన పిఎస్ఎల్ జట్టు యజమాని

పాకిస్థాన్ క్రికెట్ బోర్డు, పాకిస్థాన్ సూపర్ లీగ్ ఫ్రాంచైజీ యజమానుల మధ్య వివాదం ఇప్పుడు బజారున పడింది. ముల్తాన్ సుల్తాన్స్ జట్టు యజమాని అలీ తారీన్, పీసీబీ ఛైర్మన్ మొహ్సిన్ నఖ్వీకి ఎదురు తిరిగారు. పీసీబీ పంపిన లీగల్ నోటీసును అలీ తారీన్ సరాసరి కెమెరా ముందు చింపివేశారు. ఒక పాడ్‌కాస్ట్‌లో పీఎస్ఎల్ నిర్వహణపై అలీ తారీన్ చేసిన విమర్శలకు గాను, పీసీబీ ఆయనకు లీగల్ నోటీసు పంపింది. లీగ్ నిర్వహణ అసమర్థంగా ఉందని విమర్శించిన తారీన్‌పై పీసీబీ ఎలాంటి చర్యలు తీసుకునేందుకు సిద్ధమైంది, తారీన్ ఎలా స్పందించారో చూద్దాం.ముల్తాన్ సుల్తాన్స్ ఫ్రాంచైజీ యజమాని అయిన అలీ తారీన్, ఇటీవల ఒక పాడ్‌కాస్ట్ కార్యక్రమంలో పీఎస్ఎల్ నిర్వహణపై తీవ్ర విమర్శలు చేశారు. అలీ తారీన్ మాట్లాడుతూ పీఎస్ఎల్‌ను అసమర్థ వ్యక్తులు నిర్వహిస్తున్నారని, అందుకే ఈ లీగ్ ఇప్పుడు ప్రపంచంలో ఐదో లేదా ఆరో లెవల్ లీగ్‌గా మారిపోయిందని ఆరోపించారు. ఈ వ్యాఖ్యలపై ఆగ్రహించిన పాకిస్థాన్ క్రికెట్ బోర్డు, పీఎస్ఎల్‌ను విమర్శించినందుకు వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ అలీ తారీన్‌కు లీగల్ నోటీసును పంపింది.పీసీబీ లీగల్ నోటీసు పంపిన తరువాత, అలీ తారీన్ ఒక వీడియోను సోషల్ మీడియాలో విడుదల చేసి, ఆ వివాదాన్ని మరింత పెంచారు. ఆ వీడియోలో తారీన్ మాట్లాడుతూ.. తాను క్షమాపణ చెప్పకపోతే, ముల్తాన్ సుల్తాన్స్ జట్టుతో ఉన్న ఒప్పందాన్ని రద్దు చేస్తామని, తనను వ్యక్తిగతంగా బ్లాక్‌లిస్ట్ చేస్తామని పీసీబీ బెదిరించిందని వెల్లడించారు.

"మీరు (పీసీబీ మేనేజ్‌మెంట్) ఇలాంటి బెదిరింపు మెసేజులు పంపితే నేను మౌనంగా ఉంటానని అనుకుంటే అది మీ అపోహే. నాకు ఈ లీగ్‌పై మీకంటే ఎక్కువ ప్రేమ ఉంది. ఈ లీగ్ మనందరిది, అభిమానులది, మొత్తం పాకిస్థాన్‌ది" అని తారీన్ పీసీబీకి గట్టిగా సమాధానం ఇచ్చారు. తన వీడియో మెసేజ్ చివరిలో అలీ తారీన్, పీసీబీ లీగల్ నోటీసును తన చేతుల్లోకి తీసుకుని సంచలన నిర్ణయం తీసుకున్నారు.



Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..